ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -85 పేజీలు - 08 వెల - 06/- సోమవారం 7 జులై 2025


## ఐరాస భద్రతా మండలి వెంటనే
# సంస్కరించాల్సిందే

### బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ ఘాటు ప్రసంగం




- 20వ శతాబ్దపు టైప్‌రైటర్‌తో 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్ నడవదు: ప్రధాని మోదీ
- ప్రపంచ సంస్థల పనితీరుపై టెక్నాలజీ పదాలతో విమర్శలు
- ఐరాస భద్రతా మండలిలో వెంటనే సంస్కరణలు చేపట్టాలని డిమాండ్
- గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం
- మోదీ వాదనకు మద్దతు పలికిన బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ యవనికపై భారత్ గళాన్ని మరోమారు బలంగా వినిపించారు. ప్రస్తుత అంతర్జాతీయ సంస్థల పనితీరు 21వ శతాబ్దపు సవాళ్లను ఎదుర్కోవడానికి ఏమాత్రం సరిపోదని, వాటిలో తక్షణమే సమూల సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. కాలం చెల్లిన పద్ధతులతో ప్రపంచాన్ని నడిపించలేమని స్పష్టం చేస్తూ, తన వాదనకు పదునైన సాంకేతిక ఉపమానాలను జోడించారు. బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు వేదికగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు

2లో



## బీహార్‌ను క్రైమ్ క్యాపిటల్‌గా మార్చారు..
### ఎన్డీయే ప్రభుత్వంపై రాహుల్ ఫైర్



- పట్నాలో వ్యాపారి గోపాల్ ఖేమ్కా దారుణ హత్య
- ఘటనపై రాజుకున్న రాజకీయ దుమారం
- బీహార్‌ను నేరాల రాజధానిగా మార్చారన్న రాహుల్ గాంధీ
- అసెంబ్లీ ఎన్నికల ముందు సర్కార్‌పై విపక్షాల తీవ్ర దాడి
- పోలీసులు రావడానికి రెండు గంటలు పట్టిందన్న తేజస్వి యాదవ్

2లో

## కాంగ్రెస్ పాలనలో ఎరువులకూ కరవు



రాష్ట్రంలో ఎరువుల కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

రైతు భరోసా, రుణమాఫీతో పాటు ఎరువుల కరవు కూడా వచ్చిందని ఆరోపణ

1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటుకు కారణమేంటని ప్రశ్న

ఎరువుల కృత్రిమ కొరతపై వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్

2లో

## ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు
# రవాణా చార్జీలు!

- నెలకురూ. 600
- మూడు నెలలకోసారి రూ.1800 చెల్లింపు
- కి.మీ. కంటే ఎక్కువ దూరంలో
- ఉండే 5వ తరగతిలోపు విద్యార్థులకు వర్తింపు
- 3 కి. మీ. కన్నా దూరంగా ఉండే
- 6,7,8 తరగతుల విద్యార్థులకూ చాన్స్
- కూటమి ప్రభుత్వ సమర్థ విధానం



అమరావతి, **జులై 06 ( రిపబ్లిక్ న్యూస్ )** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంఅధికారంలోకి వచ్చాక కీలకమైన రంగాల్లో విప్లవాత్మక మార్పులకు నడుం బిగించింది. అందులో ప్రధానంగా విద్యారంగంలో మునుపె న్నడూ లేనివిధంగా సరికొత్త విధానాలను అమలు చేస్తోంది. సర్కార్ బడుల్లో చదువుకునే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిం చేలా ఆ రంగంలో అనేక సంస్కరణలను తీసుకువస్తున్నారు. ప్రత్యేకించి ప్రభుత్వ బడుల్లో చదువుకే విద్యార్థులకు మరిన్ని మెరుగైన సౌక ర్యాలు కల్పించాలని ఆశాఖ మంత్రి నారా లోకేష్ యోచిస్తూ ఆ దిశగా సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగానే దూర ప్రాంతాల నుంచి సర్కారడులకు వచ్చే విద్యార్థులకు రవాణా చార్జీల భారం ఉండకూడదన్న ఉద్దేశంతో వారికి ప్రతి మూడు నెలలకోసారి రవాణా చార్జీలను చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మిగతాది 2లో...



## మస్క్ కొత్త పార్టీ

- బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ఆమోదం కాగానే తెరపైకి మస్క్ పొలిటికల్ ఎంట్రీ
- ప్రజాభీష్టం మేరకే కొత్త పార్టీ అంటున్న టెస్లా అధినేత
- అంత ఈజీకాదంటున్న రాజకీయ విశ్లేషకులు

2లో

## ఇన్ని ఇళ్లు ఇచ్చిన
# చరిత్ర ఎక్కడా లేదు

- ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ
- ఈ ఏడాది రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని వెల్లడి
- పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో పేదలకు ఎలాంటి మేలు జరగలేదని విమర్శ

ఖమ్మం **జులై 06 ( రిపబ్లిక్ న్యూస్ )** పేద ప్రజల సొంతింటి కలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం తన సొంత నియోజకవర్గమైన ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఆయన, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మిగతాది 2లో...





## చారిత్రక విజయం

- ఎడ్జ్‌బాస్టన్ కోట బద్దలు
- 337 పరుగుల తేడాతో భారత్ గెలుపు
- పేసర్ ఆకాశ్ దీప్ ఆరు వికెట్ల విజృంభణ
- 1-1తో టెండూల్కర్-అండర్సన్ ట్రోఫీ సమం

2లో

# ఐరాస భద్రతా మండలి వెంటనే సంస్కరించాల్సిందే

**జులై 06 ( రిపబ్లిక్ న్యూస్ )**
సదస్సులో ప్రసంగించిన ప్రధాని మోదీ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వంటి సంస్థల వైఫల్యాన్ని సూటిగా, సునిశితంగా విమర్శించారు. "20వ శతాబ్దపు టైప్‌రైటర్‌పై 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను నడపడం అసాధ్యం" అంటూ ప్రపంచ సంస్థల కాలం చెల్లిన స్వరూపాన్ని ఎత్తిచూపారు. అంతేకాదు, ప్రపంచంలోని మెజారిటీ దేశాల (గ్లోబల్ సౌత్) వాణికి ప్రాతినిధ్యం వహించని సంస్థలు.. "సిమ్ కార్డు ఉండి కూడా నెట్‌వర్క్ లేని మొబైల్ ఫోన్ల" వంటివని ఆయన సెటైర్లు వేశారు. ఇలాంటి సంస్థల వల్ల ప్రపంచానికి ఒరిగేదేమీ ఉండదని పరోక్షంగా చురకలంటించారు.



ప్రతి వారం కృత్రిమ మేధ వంటి సాంకేతికతలు కొత్త అప్‌డేట్‌లతో వస్తున్న ఈ యుగంలో, సుమారు 80 ఏళ్లుగా కీలక ప్రపంచ సంస్థల్లో ఎలాంటి మార్పులు రాకపోవడం ఆందోళనకరమని మోదీ అన్నారు. ఐరాస భద్రతా మండలితో పాటు ప్రపంచ వాణిజ్య సంస్థ బహుళపాక్షిక అభివృద్ధి బ్యాంకులు వంటి వ్యవస్థల స్వరూపంలో మార్పులు రావాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. గ్లోబల్ సౌత్ దేశాల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు ఈ సంస్థల్లో సరైన ప్రాధాన్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల నిధులు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల వంటి అంశాల్లో ఈ దేశాలకు కేవలం హామీలే మిగులుతున్నాయని, ఆచరణలో పురోగతి శూన్యమని విమర్శించారు. ఇటీవల బ్రిక్స్ కూటమిని విస్తరించడం, మారుతున్న కాలానికి అనుగుణంగా మారగలమన్న మన సంకల్పానికి నిదర్శనమని, ఇదే స్ఫూర్తిని ఇతర అంతర్జాతీయ వేదికల సంస్కరణల్లోనూ చూపాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ వాదనకు సదస్సుకు ఆతిథ్యమిస్తున్న బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వా బలమైన మద్దతు పలికారు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం బలంగా ప్రయత్నిస్తున్న దేశాల్లో భారత్, బ్రెజిల్ ముందువరుసలో ఉన్న నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఏర్పడింది.

# బీహార్‌ను క్రైమ్ క్యాపిటల్‌గా మార్చారు..

## ఎన్డీయే ప్రభుత్వంపై రాహుల్ ఫైర్

**జులై 06 ( రిపబ్లిక్ న్యూస్ )**



బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన ఓ వ్యాపారి హత్య రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యంపై విపక్షాలు అధికార ఎన్డీయే కూటమిని లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. పాట్నాకు చెందిన వ్యాపారి గోపాల్ ఖేమ్కా హత్య ఘటనతో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఈ ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదివారం తీవ్రంగా స్పందించారు. నితీశ్ కుమార్ ప్రభుత్వంపై విరుచుకుపడుతూ ఎన్డీయే పాలనలో బీహార్ 'భారతదేశ నేర రాజధాని'గా మారిపోయిందని ఆరోపించారు. "ప్రస్తుతం బీహార్ దోపిడీలు, కాల్పులు, హత్యల నీడన బతుకుతోంది. ఇక్కడ నేరాలు సర్వసాధారణమైపోయాయి, ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది" అని ఆయన ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం నుంచి బీహార్‌ను కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మరోవైపు, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ కూడా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పట్నా నడిబొడ్డున ఈ దారుణం జరిగితే, ఘటనా స్థలానికి పోలీసులు చేరుకోవడానికి రెండు గంటల సమయం పట్టిందని ఆయన ఆరోపించారు. "ఇది చాలా భయంకరమైన సంఘటన. వ్యాపారవేత్తలు బీహార్ విడిచి వెళ్ళిపోవాలని చూస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ హత్యోదంతానికి సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. ఎన్నికల ముందు ఈ ఘటన జరగడంతో, ఇది అధికార కూటమికి రాజకీయంగా ఇబ్బంది కలిగించే అంశంగా మారింది.

# మస్క్ కొత్త పార్టీ

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు, బిలీయనర్ అయిన ట్రంప్ ,మరో బిలీయనర్ ఎలన్ మస్క్ మధ్య నడిచిన మాటలు యుద్ధం కాస్త ఇపుడు రాజకీయం రూపంగా మలుచుకున్నది. బిగ్ బ్యూటిఫుల్ బిల్లును ట్రంప్ సర్కార్ ఆమోదించగానే..మస్క్ 'అమెరికా పార్టీ' పేరిట నూతన రాజకీయ పక్షాన్ని ఏర్పాటు చేశారు. కోల్పోయిన స్వేచ్ఛను తిరిగి అమెరికా ప్రజలకు అందించడమే తన పార్టీ లక్ష్యమని మస్క్ చెప్పారు. 'ఇప్పుడు మనం ఏక పార్టీ వ్యవస్థలో జీవిస్తున్నాం. ప్రజాస్వామ్యం లో కాదు. మీ స్వేచ్ఛను తిరిగి మీకు అందజేసేందుకే ఈ రోజు అమెరికా పార్టీ ఆవిర్భవించింది' అని స్పేస్ ఎక్స్, టెస్లా అధినేత మస్క్ తన సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో తెలిపారు. పార్టీ ఏర్పాటుకు సన్నాహకంగా%ా% అమెరికా స్వాతంత్ర్యదినోత్సవమైన శుక్రవారం నాడు ఆయన ఎక్స్‌లో ఓ పోల్ నిర్వహించారు. 'రెండు పార్టీల (కొందరు ఒకే పార్టీ అంటారు) వ్యవస్థ నుంచి మీరు స్వేచ్ఛ కోరుకుంటున్నారా' అని ఆయన ప్రజలను ప్రశ్నించారు. ఈ సర్వేకు 12 లక్షల మంది అమెరికన్లు స్పందించారు. వీరిలో 65 శాతం మంది మస్క్ పార్టీకి జై కొట్టారు. ఈ నేపథ్యంలో.. ప్రజాభీష్టం మేరకు నూతన రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నానని శనివారం ఆయన ప్రకటించారు.

**ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తి**

తన పోస్ట్‌కు మస్క్ రెండు తలల పామును జోడించి మీమ్‌ను ప్రద ర్శించారు. 'ఏక పార్టీ పాలనకు స్వస్తి' అని దాని కింద క్యాప్షన్ పెట్టారు. ఇదిలా వుండగా క్వాంటస్ సంస్థ నిర్వహించిన ఓ సర్వేలో 40 శాతం మంది అమెరికన్లు కొత్త పార్టీపై సానుకూలత వ్యక్తం చేయడం విశేషం. మస్క్ పార్టీకి తప్పనిసరిగా మద్దతు ఇస్తామని 14 శాతం మంది, ఆ అవకాశం ఉన్నదని 26 శాతం మంది చెప్పారు. తాము మస్క్ పార్టీని సమర్థించే అవకాశం ఉన్నదని రిపబ్లికన్లలో 57 శాతం మంది స్పష్టం చేయడం గమనార్హం.



స్వతంత్రులలో 47 శాతం మంది మస్క్‌కు మద్దతు తెలిపారు. అయితే డెమొక్రాట్లలో మాత్రం మస్క్‌కు పెద్దగా మద్దతు లభించడం లేదు. కేవలం ఏడు శాతం మంది మాత్రమే ఆయన పక్షాన నిలిచారు. రెండు పార్టీ ల పైన అమెరికన్లు అసంతృప్తి వ్యక్తం చేయడం మరో ఆసక్తికరమైన పరిణామం. రిపబ్లికన్లు కానీ, డెమొక్రాట్లు కానీ అమెరికా విలువలకు ప్రాతినిధ్యం వహించరని 59శాతం మంది స్వతంత్రులు అభిప్రాయపడ్డారు. ఇక్కడ గమ నించాల్సిన ముఖ్య విషయమేమంటే మరో రాజ కీయ పార్టీ అవసరం ఉన్నదని చెబుతున్న వారం దరూ మస్క్ వైపు లేరు. కానీ ప్రస్తుత రాజకీయ వ్యవస్థతో వారు విసిగి వేసారిపోయారన్న వాస్తవాన్ని ఈ సర్వే ప్రతిబింబిస్తోంది.

# చారిత్రక విజయం

- ఎడ్జ్‌బాస్టన్ కోట బద్దలు
- 337 పరుగుల తేడాతో భారత్ గెలుపు
- పేసర్ ఆకాశ్ దీప్ ఆరు వికెట్ల విజృంభణ
- 1-1తో టెండూల్కర్-అండర్సన్ ట్రోఫీ సమం




బర్మింగ్‌హామ్‌లో బ్లాక్‌బస్టర్ విక్టరీ. యువ పేసర్ ఆకాశ్ దీప్ (6/99) ఆరు వికెట్లతో విజృంభించాడు. సిరాజ్, ప్రసిద్, జడేజా, సుందర్‌లు వికెట్ల వేటలో సమిష్టిగా మెరిశారు. 608 పరుగుల రికార్డు ఛేదనలో ఆతిథ్య ఇంగ్లాండ్ 68.1 ఓవర్లలో 271 పరుగులకు కుప్పకూలింది. 337 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. జెమీ స్మిత్ (88, 99 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో భారత్ విజయాన్ని ఆలస్యం చేశాడు. ఒలీ పోప్ (24), జో రూట్ (6), హ్యారీ బ్రూక్ (23), జెమీ స్మిత్ వికెట్లతో టీమ్ ఇండియా విజయానికి ఆకాశ్ దీప్ మార్గం సుగమం చేశాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్‌ను 427/6తో డిక్లరేషన్ ఇచ్చింది. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 407 పరుగులే చేసిన సంగతి తెలిసిందే. టెస్టు క్రికెట్ చరిత్రలోనే ఓ మ్యాచ్‌లో 250 ప్లస్, 150 ప్లస్ పరుగులు నమోదు చేసిన తొలి బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పిన శుభ్‌మన్ గిల్ ఎడ్జ్‌బాస్టన్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌కు ఇది తొలి విజయం కావటం విశేషం. ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో మూడో టెస్టు జులై 10 నుంచి లార్డ్స్‌లో జరుగనుంది.

# ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు రవాణా చార్జీలు!

(మొదటి పేజి తరువాయి)
ప్రతి నెలా రూ.600 చొప్పున మూడు నెలలకు రూ.1800లను ఒకేసారి తల్లిదండ్రులఖాతాకు జమ చేయాలని యోచి స్తోంది. వాస్తవానికి పాఠశాలకు దూరప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థు లకు గతంలో కూడా రవాణా చార్జీలు చెల్లించేవిధానం ఉంది. ఏడాది కోసారి ఆ మొత్తాన్ని అందించేవారు. అయితే ఆ విధానం సక్రమంగా అమలుకాకపోవడం కొంతమంది విద్యార్థులకు రవాణా చార్జీలు అందకపోవడం, తదితర కారణాలు వెరసి దూరప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థులు రవాణా చార్జీల భారంతో అనేక ఇబ్బం దులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రత్యేకించి ఏడాదికోసారి మొక్కు బడిగా అందిస్తుండటంతో తల్లితండ్రులు కూడా రవాణా సమస్యలు చుట్టు ముడుతుండేవి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం సర్కార్ బడుల్లో చదువుకునే విద్యార్థులకు రవాణా చార్జీల భారం ఉండకూడదన్న ఉద్దేశంతో ఆ పథకంలో వినూత్న మార్పులను తీసుకువచ్చింది.

**ఆగస్టులో రవాణా చార్జీల చెల్లింపు**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే అర్హులైన విద్యార్థులకు ఆగస్టు నెల చివరలో రవాణా చార్జీలు చెల్లించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

ప్రభుత్వ పాఠశాలల్లో చదువునేందుకు నిత్యం దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు రాకపోకలు సాగించే విద్యార్థులకు ఇకనుంచి ప్రతి మూడు నెల్లకోసారి రవాణా చార్జీలను చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసు కుంది. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల పరిధిలో సుమారు 43 వేల పాఠశాలల్లో 34 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వారిలో 30 శాతం మందికి పైగా పిల్లలు దూర ప్రాంతాల నుంచి నిత్యం పాఠశాలలకు వస్తున్నారు. వారిలో బడి నుంచి కి.మీ. కంటే ఎక్కువ దూరంలో ఉండే ఒకటి నుంచి ఐదో తరగతి పిల్లలు అర్హులుగా గుర్తిం చనున్నారు. అలాగే పాఠశాల నుంచి 3 కి.మీ.కు పైగా దూరం నుంచి రాకపోకలు సాగించే 6, 7, 8 తరగతుల పిల్లలకు రవాణా చార్జీల పథకాన్ని వర్తింపచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ దిశగా అర్హుల జాబితాను సిద్ధంచేయాలని ఇప్పటికే విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, మండల స్థాయిలో ఎంఈవోలకు ఆదేశాలు జారీచేశారు. పథకం ద్వారా పెద్ద ఎత్తున ఆర్థికఫలాలను అందించారు. తాజాగా కిట్ల పంపిణీ కూడా చేపట్టబోతున్నారు. ఇదే సందర్భంలో వారిపై రవాణా చార్జీలభారం పడకుండా ఉండేలా అందుకు సంబంధించిన మొత్తాన్ని ప్రతి మూడు నెలల కోసారి అందించాలని నిర్ణయం తీసుకుంది. గతంలో ఈ విధానం ఉన్నప్పటికీ కొంతమందికి మాత్రమే మొక్కు బడిగా చెల్లించేవారు. దీంతో నిరుపేద కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ఈ పరిస్థితి నుంచి విద్యార్థుల తల్లిదండ్రులకు విముక్తి కల్పించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి మూడు నెలల కోసారి రూ.1800 చొప్పున తల్లితండ్రులకు రవాణా చార్జీలను చెల్లిం చాలని నిర్ణయానికొచ్చారు. ఆ దిశగానే ఆగస్టులో అర్హులైన విద్యార్థు లకు రవాణా చార్జీల చెల్లింపు పథకాన్ని వర్తింపచేయాలని ప్రభుత్వం భావిస్తూ అందుకు అవసరమైన ఏర్పాట్లను శరవేగంగా చేపడుతోంది.

### సర్కార్ బడుల్లో చదివే విద్యార్థులకు వర్తింపు

ప్రభుత్వ పాఠశాలల్లో చదువునేందుకు నిత్యం దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు రాకపోకలు సాగించే విద్యార్థులకు ఇకనుంచి ప్రతి మూడు నెల్లకోసారి రవాణా చార్జీలను చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసు కుంది. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల పరిధిలో సుమారు 43 వేల పాఠశాలల్లో 34 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వారిలో 30 శాతం మందికి పైగా పిల్లలు దూర ప్రాంతాల నుంచి నిత్యం పాఠశాలలకు వస్తున్నారు. వారిలో బడి నుంచి కి.మీ. కంటే ఎక్కువ దూరంలో ఉండే ఒకటి నుంచి ఐదో తరగతి పిల్లలు అర్హులుగా గుర్తిం చనున్నారు. అలాగే పాఠశాల నుంచి 3 కి.మీ.కు పైగా దూరం నుంచి రాకపోకలు సాగించే 6, 7, 8 తరగతుల పిల్లలకు రవాణా చార్జీల పథకాన్ని వర్తింపచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ దిశగా అర్హుల జాబితాను సిద్ధంచేయాలని ఇప్పటికే విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, మండల స్థాయిలో ఎంఈవోలకు ఆదేశాలు జారీచేశారు.

# కాంగ్రెస్ పాలనలో ఎరువులకూ కరవు

## రాష్ట్రంలో ఎరువుల కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కష్టాలు తప్పడం లేదని, రైతు భరోసా, రుణమాఫీ హామీలతో పాటు ఇప్పుడు ఎరువులకు కూడా తీవ్రమైన కరవు ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వ్యవసాయం కోసం అప్పులు తెచ్చినా, కనీసం ఒక ఎరువుల బస్తా కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటు ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మార్కెట్‌లో కేవలం రూ. 266కు దొరకాల్సిన యూరియా బస్తా ధర ఇప్పుడు రూ. 325కి పెరిగిందని, ఈ ధరల పెరుగుదలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.

కొంతమంది కావాలనే కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. దీని వెనుక ఎవరున్నారో తేల్చేందుకు తక్షణమే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని కేటీఆర్ అన్నారు.

# అల్పపీడన ద్రోణి ప్రభావం..

## తెలంగాణలో 3 రోజులపాటు వర్షాలు

హైదరాబాద్: **జులై 06 ( రిపబ్లిక్ న్యూస్ )**



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణితో రాష్ట్రంలో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటు మరో రెండు రోజులు రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర ఎక్కడా లేదు

(మొదటి పేజి తరువాయి)
పేద ప్రజల సొంతింటి కలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం తన సొంత నియోజకవర్గమైన ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఆయన, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.



తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలోనే రూ.22,500 కోట్ల భారీ బడ్జెట్‌తో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని భట్టి తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఒకేసారి ఇన్ని గృహాలు కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదల కోసం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆయన విమర్శించారు. తాము రైతు భరోసా కోసం రూ.17,500 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు.

ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ, రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగుల కోసం రూ.8 వేల కోట్లతో 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని, డ్వాక్రా మహిళలకు రూ.లక్ష కోట్లతో రుణ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని భట్టి విక్రమార్క వెల్లడించారు.

అనంతరం, మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.6.45 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంబారుపేట పెద్ద చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంతో పట్టణానికి కొత్త శోభ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# సుపరి పాలనలో తొలి అడుగు



**ఓర్వకల్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జులై 6)**
ఆదివారం నాడు నన్నూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గ్రామంలో బూత్ నంబర్ 206 లో సుపరి పాలన లో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటి ఇంటి కి తిరిగి ప్రభుత్వం సంక్షేమ పథకాలను తెలియజేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వం చేసిన మంచి పనుల గురించి చెబుతూ ఏమైనా సమస్యల్ని పై టిడిపి యాప్ లో పొందుపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనిట్ కో కన్వీనర్ మహమ్మద్ షఫీ, బూత్ ఇన్చార్జి అయ్యన్న, పార్టీ మైనార్టిటీ నాయకులు సర్కార్ హుస్సేన్ సాగర్, టి , యన్, యస్, ఎఫ్ నంద్యాల పార్లమెంటు అధికార ప్రతినిధి జలీల్ భాషా, గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు



**బండి ఆత్మకూరు, జులై 6, (రిపబ్లిక్ న్యూస్):-** మహా పర్వదినం తొలి ఏకాదశి పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగ ప్రసాద్ ఓంకార క్షేత్రంలో స్వామి,అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఇందులో భాగంగా ప్రాతః కాల సమయంలో శ్రీ గంగా, ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకము, అమ్మవారికి కుంకుమార్చన





జరిపించారు. తెల్లవారుజామునే అర్చకులు చక్రపాణి స్వామి, అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ క్రమంలో భక్తులు క్షేత్రానికి చేరుకొని స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్రంలోని పంచముగ్గల కోనేటిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారికి పూజలు జరిపించారు. క్షేత్రానికి చేరుకున్న భక్తులకు కాశిరెడ్డి నాయన ఆశ్రమ నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ చేశారు.



# ప్రజల భద్రత, రక్షణల ధ్యేయంగా విజిబుల్ పోలీసింగ్

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ -జిల్లా ఎస్పీ ఆదేశాలతో... ముమ్మరంగా వాహనాల తనిఖీలు**









**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 6)**
జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ లు చేపట్టారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ లో వాహన చోదకులు ట్రిపుల్ రైడింగ్, వాహనానికి సరైన నెంబర్ ప్లేట్లు లేనివారిని, వాహన సంబంధిత రికార్డులు లేనివారిని, హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులను, సెల్ ఫోన్ డ్రైవింగ్, మరియు ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిని గుర్తించి, రోడ్డు భద్రతా, మోటార్ వాహనాల చట్టం నియమ నిబంధనలు గురించి అవగాహన చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తల సూచనలు చేశారు. అదేవిధంగా గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. గొడవలకు దూరంగా ఉండాలని, పేకాట , సైబర్ మోసాలు, మహిళలపై నేరాలు, బాల్యవివాహాలు, %జజ% కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యత పై అవగాహన చేశారు.గంజాయి , మత్తు పదార్థాల వలన కలిగే అనార్థాల గురించి ప్రజలకు వివరించారు .
అదేవిధంగా ఎవరైనా పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు సూచించారు.

# స్థానికులకు 85%ఉద్యోగాలు ఇవ్వాలి

**ఉద్యోగాలు కల్పించని పరిశ్రమల భూములను రైతులకు తిరిగి ఇచ్చేయాలి**

**నాగేష్ డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి**




**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జులై 6)**
డివైఎఫ్ఐ ఓర్వకల్లు మండల కమిటీ సమావేశాన్ని మండల నాయకులు ,మహేష్, అధ్యక్షతన నిర్వహించారు, ఈ సమావేశానికి హాజరైన డివైఎఫ్ఐఏ జిల్లా కార్యదర్శి నాగేష్ మాట్లాడుతూ ఓర్వకల్లు పరిశ్రా మిక కారిడారు పేరుతో రైతుల నుండి 30 వేల ఎకరాల భూములను ప్రభుత్వం సేకరించి పరిశ్రమలకు ఉపాధి కల్పన పేరుతో ఇచ్చిందని తెలిపారు, వెంటనే ప్రారంభమైన చిన్న పరిశ్రమల లో నైనా స్థానికులకు 85% ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు పరిశ్రమ లపేరుతో కారుచౌకగా భూములను వెంటనే ప్రభుత్వం తీసుకుని రైతులకు ఇచ్చేయాలని డిమాండ్ చేశారు, జులై 11 12 అందరికీ విద్యా అందరికీ ఉపాధి కల్పించాలని నిరంతరం పనిచేస్తున్న యువజన సంఘం డివైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు శివకుమార్, ప్రసాద్, శేఖర్, హరి తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న మంత్రి

**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జులై 6)**
మానవత్వం చాటుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదివారం ఓర్వకల్లు సమీపాన పాణ్యం కర్నూల్ జాతీయ రహదారిపై ఆక్సిడెంట్ గురైన వ్యక్తికి గాయాలయ్యాయి, బనగానపల్లె నుంచి కర్నూలుకు వెళుతున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెంటనే గాయాలు అయిన మంచిని చూసి కాన్వాయ్ ఆపి, గాయపడిన వ్యక్తిని కారులో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, డాక్టర్లకు ఫోన్ చేసి గాయపడిన వాళ్లకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించడం జరిగింది.



# మహానందిలో భక్తులను ఆకట్టుకున్న కోలాటం



**మహానంది, జూలై 6, (రిపబ్లిక్ న్యూస్):** తొలి ఏకాదశి సందర్భంగా గుంటూరు పట్టణానికి చెందిన గురువు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మహిళా కళాకారులు మహానందిలో ఆదివారం సాయంత్రం ప్రదర్శించిన కోలాటం నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. 40 మంది కళాకారులు ఆలయ ప్రాంగణంలో భక్తి గీతాలకు కోలాటం నృత్యాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో భజన రాముడు, కళాకారులు పాల్గొన్నారు. తొలి ఏకాదశి కావడంతో గుంటూరు నుంచి వచ్చినట్లు వారు చెప్పారు.

# శ్రీ కామేశ్వరీ దేవికి 23 తులాల వెండి లక్ష్మీకాసులహారం

**మహానంది, జూలై 6,( రిపబ్లిక్ న్యూస్):**
మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరీ దేవి శ్రీ మహానందీశ్వర స్వామి వారికి ప్రొద్దుటూరుకు చెందిన గంగి వెంకటసుబ్బయ్య, వెంకట సుబ్బమ్మ దంపతులు 23 తులాల వెండి లక్ష్మి కాసుల హారం విరాళం అందించారు. హారంతో పాటు పట్టు వస్త్రాలు అందించినట్లు ఆలయ ఏఈఓ ఎర్రమల మధు, ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ పి. సుబ్బారెడ్డి తెలిపారు. ఈ మేరకు వారు కార్యాలయానికి చేరి హారం, రూ. 3,500 విలువైన పట్టు చీర అందించగా దాతలకు స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ముఖ్య అర్చకులు రాజమాణిక్య శర్మ, మూలస్థానం సుబ్బయ్య శర్మ, తదితరులు పాల్గొన్నారు.





# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 6)**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# మహానందిలో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

- మూలమూర్తులకు విశేష అభిషేక పూజలు
- ఉత్సవమూర్తులకు తిరుమంజనం
- మూలికా ద్రవ్యాలతో కలిపిన జలంతో ఆలయ శుద్ధి
- మహానందిలో తొలి ఏకాదశి భక్తుల సందడి
- అమ్మవారి చీరల వేలాల ద్వారా రూ. 24,000 ఆదాయం





**మహానంది, జూలై 6, (రిపబ్లిక్ న్యూస్):**
తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా మహానంది పుణ్యక్షేత్రంలో ఆదివారం పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి. రవిశంకర్ అవధాని, ఆలయ ప్రధాన అర్చకులు మామిళ్ళపల్లి అర్జున శర్మ, పండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక అలంకార మండపంలో నిర్వహించిన గణపతి పూజ, పుణ్యాహవచనం, తిరుమంజనం, శాస్త్రోక్తంగా చేసిన అభిషేకం పూజల్లో ఆలయ ఏఈఓ ఎరమల. మధు, సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, ఆలయ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య పాల్గొన్నారు. అంతకు ముందు ఆయుర్వేద మూలికలతో పాటు వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో కలిపిన స్వచ్ఛమైన గంగాజలంతో ఆలయ గోపురాలు, మండపాలు, ఆలయ పరిసరాలను శుద్ధి చేశారు. పవిత్రమైన గంగా జలాన్ని కలశాలతో తీసుకుని వచ్చి ఆలయ శుద్ధి గావించారు. తొలి ఏకాదశి పురస్కరించుకొని పలు ప్రాంతాలకు చెందిన వేలాదిమంది భక్తులు ఆలయానికి చేరుకుని శ్రీ కామేశ్వరి దేవి, శ్రీ మహానందీశ్వర స్వామి వార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు, మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఆలయ ప్రాంగణం లోని ప్రసాదాల విక్రయ కేంద్రం వద్ద శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలకు వేలాలు నిర్వహించారు. వీటి ద్వారా రూ 24 వేలు ఆదాయం లభించిందని ఆలయ అధికారులు తెలిపారు. వినుకొండ ప్రాంతానికి చెందిన సాన్విక కుటుంబ సభ్యులు గో సంరక్షణ పథకానికి రూ. 10,116 విరాళం అందించినట్లు ఏఈఓ ఎరమల మధు తెలిపారు.





# కామినహాళ్ హసేన్, హూసేన్ పీర్ల దేవుళ్లను దర్శించుకున్న ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి దంపతులు

**మంత్రాలయం జూలై7(రిపబ్లిక్ న్యూస్):-**
వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి శ్రీ జనార్ధన్ నాయుడు గారి ఆహ్వానం మేరకు మోహరం పండుగ పురస్కరించుకొని ఆలూరు నియోజకవర్గ పరిధిలోని హలహర్వి మండలం కామినహాళ్ గ్రామం నందు వెలసిన హసేన్ హూసేన్ పీర్ల దేవుళ్లను ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి, కాచాపురం సర్పంచ్ శ్రీమతి వై జయమ్మ,ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి , జిల్లా కార్యదర్శి శ్రీ పి మురళీ మోహన్ రెడ్డి జోహరపురం సంజీవరెడ్డి గార్లతో కలిసి దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కలు తీర్చుకున్నారు.అనంతరం శ్రీమారెమ్మ,శ్రీ దేవమ్మ, శ్రీ ఆంజనేయ స్వాములను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి గారు,జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి శశికళ గారు,అలిగేర శ్రీనివాస్ రెడ్డి,సుజికి షోరూం రమణ,జిల్లా పంచాయతీ రాజ్ విభాగం ఉపాధ్యక్షులు బసిరెడ్డి,మల్లికార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# భారతదేశం.. మేల్కొనాల్సిన సమయం.!

జనాభా అంశంపై ప్రపంచ దేశాలు రెండుగా విడిపోయాయి. కొన్ని దేశాలు ఇప్పటికీ అధిక జనాభాతో బాధపడుతున్నట్లు భావించి నియంత్రణ చర్యలు పాటిస్తుండగా.. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదల కోసం అనేక ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణ కోసం కఠిన చట్టాలు అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు సడలింపులు ఇస్తున్నాయి. భారతదేశంలోని రాష్ట్రాల పరిస్థితులు కూడా అలాగే ఉన్నాయి. ఉత్తర భారతానికి చెందిన యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ఇప్పటికీ జనాభా నియంత్రణకు ప్రాధాన్యతనిస్తుండగా.. దక్షిణాదికి చెందిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు జనాభా పెరుగుదలను ప్రోత్సహించే దిశలో ప్రణాళికలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జనాభా అనేది ప్రధాన సమస్య కాదని, ప్రభుత్వాల వద్ద సరైన ప్రణాళికలు లేకపోవడమే అసలు సమస్యలకు కారణమని తెలుస్తున్నది. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకొని, సరైన ప్రణాళికలతో జనాభాను వినియోగించుకుంటే అది దేశానికి శాపంగా కాకుండా వరంగా మారే అవకాశాలే ఎక్కువ అని పలు దేశాలు ఇప్పటికే నిరూపించాయి. ప్రస్తుతం ప్రపంచ జనాభా 820 కోట్లకు పైనే. 2080 నాటికి ఇది 1030 కోట్లకు చేరవచ్చని అంచనా. 143 కోట్ల జనాభాతో భారతదేశం మొదటి స్థానంలో ఉండగా, 142 కోట్లతో చైనా రెండో స్థానంలో ఉన్నది. జనాభా పెరుగుదల సమస్యలు దేశాల ఆర్థిక, సామాజిక, పర్యావరణ సందర్భాలపై ఆధారపడి ఉంటాయి. సరైన ప్రణాళిక లేనప్పుడు జనాభా పెరుగుదల ఒత్తిడిని సృష్టిస్తుంది, కానీ సమర్థవంతమైన విధానాలతో ఈ సవాళ్లను అధిగమించవచ్చు. జూలైలో నిర్వహించనున్న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని..



ఆదిలాబాద్ జిల్లా జూలై 06 (రిపబ్లిక్ న్యూస్)

### సరైన ప్రణాళికలతో సింగపూర్ ఇలా..

జనాభాను అంకెల పరంగానే కాకుండా జనసాంద్రత పరంగా పరిశీలిస్తే కూడా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో ఎలా అభివృద్ధిపథంలో నడిచాయో తెలుస్తున్నది. ఇందులో అధిక జనసాంద్రత ఉన్నప్పటికీ సింగపూర్ సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించింది. జనసాంద్రత పరంగా సింగపూర్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఈ దేశ వైశాల్యం 719.9 చదరపు కిలోమీటర్లు మాత్రమే కాగా, చదరపు కిలోమీటర్ కు 8,595 మంది నివసిస్తున్నారు. అయితే అధిక ఆర్థిక వృద్ధి, అత్యుత్తమ గృహనిర్మాణం, ఆరోగ్య సేవలతో ప్రపంచంలోనే ఈ దేశం అగ్రగామిగా నిలుస్తున్నది. 1960–70లలో 'స్టాప్ ఎట్ టూ' కార్యక్రమం ద్వారా జనన రేటును తగ్గించిన ఈ దేశం.. 1980ల నుండి ప్రో–నాటలిస్ట్ విధానాలతో (బేబీ బోనస్ స్కీమ్) ద్వారా జనన రేటును సమతుల్యం చేసింది. జనాభా విషయంలో సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడమే ఈ దేశ అభివృద్ధికి కారణమని తెలుస్తున్నది.

### డిసిషన్స్ పైనే చైనా డెవలప్ మెంట్..

జనాభాలో మొన్నటి వరకు ఫస్ట్ ప్లేస్ లో ఉండి ఇప్పుడు రెండో స్థానంలో ఉన్న చైనా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడంతో అభివృద్ధిలో ముందంజలో ఉన్నట్లు స్పష్టమవుతున్నది. చైనా జనాభా ప్రస్తుతం 142 కోట్లు. అయితే జనసాంద్రత పరంగా ఈ దేశం ప్రపంచవ్యాప్తంగా 83వ స్థానంలో ఉంది. చదరపు కిలోమీటర్ కు 153 మంది నివసిస్తున్నారు. అయితే 1980 నుంచి 2015 వరకు చైనా వన్ చైల్డ్ పాలసీని కఠినంగా అమలు చేసింది. దీని ద్వారా సుమారు 40 కోట్ల జనాభాను నియంత్రించగలిగింది. అయితే ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన ఆ దేశం జనాభా వనరులను సమర్థవంతంగా ఉపయోగించింది. ఫలితంగా ఇప్పుడు చైనా రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారింది. అయితే కఠిన విధానాలు జనాభా నియంత్రణలో విజయవంతమైనప్పటికీ, దీర్ఘకాల సామాజిక పరిణామాలను పరిగణనలోకి తీసుకోకపోవడం సమస్యలను సృష్టించింది. వృద్ధ జనాభా ఎక్కువ కావడం, లింగ నిష్పత్తిలో తేడాలు రావడంతో ఆ దేశం వెంటనే అప్రమత్తమైంది. 2015లో టూ చైల్డ్ పాలసీ, 2021లో మూడు పిల్లల విధానాన్ని ప్రవేశపెట్టింది.

### భారతదేశం.. మేల్కొనాల్సిన సమయం..

భారతదేశం 3,287,263 చ.కి.మీ. వైశాల్యంతో ప్రపంచంలో ఏడో స్థానంలో ఉన్నది. కానీ 143 కోట్ల జనాభాతో మొదటి స్థానంలో ఉన్నది. ఇక్కడ జనసాంద్రత (485/చ.కి.మీ.) కూడా ఎక్కువే. అయితే ఉత్తర, భారత దేశాల్లో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను కఠినంగా పాటించగా, ఇప్పుడు ఇక్కడ సమస్యలు ఎదురవుతున్నాయి. అయితే ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే భారత దేశంలో యువ జనాభా 65% (35 ఏళ్లలోపు) ఉంది. ఈ అంశం సరైన ప్రణాళికతో ఆర్థిక వృద్ధికి దోహదపడగలదు. సరైన అర్బన్ ప్లానింగ్ పాలసీ, ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక వినియోగం వంటి వాటిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. విద్య, ఆరోగ్యం, సాంకేతికతను ఉపయోగించి జనాభాను ఒక శక్తిగా మార్చాలి. ఎక్స్ పోర్ట్–ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చవచ్చు. సాంకేతికతను ఉపయోగించి, గ్రామీణ–నగర అసమానతలను తగ్గించవచ్చు. సమర్థవంతమైన ప్రణాళికల ద్వారా, జనాభా సమస్యల సవాళ్ల నుండి సమృద్ధికి మార్గాలను వెతికితే.. కొన్ని దశాబ్దాల్లోనే ఇండియా నంబర్ వన్ ఆర్థిక శక్తిగా మారే అవకాశముంది.

# సొమ్ము కేంద్రానిది పాలన కాంగ్రెస్ ది

**వ్యవసాయ రంగానికి అధిక నిధులు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం**

**కేంద్ర రాష్ట్ర సమిష్టి కృషితో అభివృద్ధి సాధ్యం**

**చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**సిసి రోడ్డు నిర్మాణాని ప్రారంభించిన ఎంపీ**



తాండూరు, జూలై 6 (రిపబ్లిక్ న్యూస్)

తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అనేక నిధులను కేటాయిస్తుందని ఈ నిధుల ద్వారానే రాష్ట్ర పాలన కొనసాగుతుందని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎంపీ నిధుల నుండి గౌతపూర్ రోడ్డు మార్గంలో గల వీరశైవ సమాజం కళ్యాణమంటపం ముందు నుంచి శివాలయం వరకు ఐదు లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా పనిచేసినప్పుడే అభివృద్ధి అవుతుందని అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం కేంద్రాన్ని పట్టించుకోలేదని అన్నారు కానీ ఇప్పుడున్న ప్రభుత్వం పట్టించుకుంటూనే నిధులను తీసుకోనీ ఆ నిధులను పేరు మారుస్తూ పాలన కొనసాగిస్తుందని హెగ్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం అనేక నిధులను కేటాయిస్తుందని అన్నారు ముఖ్యంగా వ్యవసాయ రంగానికి అనేక పనిముట్ల తో పాటు ఎరువులను కూడా సబ్సిడీ రూపంలో కేంద్రం ఇస్తుందని అన్నారు దీనిని పేరు మార్చి రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకుల పేరును ప్రస్తావిస్తుందని అన్నారు. కేంద్రం లో ఉన్న బిజెపి పార్టీ వల్లనే సమిష్టి అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా బిజెపి పార్టీ నాయకులు బలంగా పని చేసి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు డా.రాజశేఖర్ రెడ్డి, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్, పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, భద్రేశ్వర్, గాజుల శాంత్ కుమార్,భాజపా నాయకులు మిట్ట మహేశ్వర్ రెడ్డి,
మహిళ నాయకులు అంతారం లలిత, సాహు శ్రీలత, వీర శైవ సమాజం సభ్యులు , బిజెపి నాయకులు తదితరులున్నారు.

# యువ కార్యకర్తను కోల్పోవడం బాధాకరం

**- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**



**బండి ఆత్మకూరు, జులై 6, ( రిపబ్లిక్ న్యూస్) :-** మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ కార్యకర్త దర్జీ షఫీ ఉల్లా (32) అకాల మరణం తనను కలచి వేసిందని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. షఫీ ఉల్లా అనారోగ్యం కారణం చేత మృత్యువొడికి చేరాడన్న విషయం స్థానిక టిడిపి నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదివారం మృతుడి స్వగ్రామం లింగాపురం వెళ్లి ఆయన మృతి పట్ల టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతదేహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన షఫివుల్ల మృతి పట్ల ద్రిగ్భంతి వ్యక్తం చేశారు. యువకుడు, ఉత్సాహవంతుడు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమించే షఫీ ఉల్లా ఇక లేడు అనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నానని ఎమ్మెల్యే బాధాతప్త హృదయంతో కన్నీటి వీడ్కోలు పలికారు. ఆయన వెంట మండల టిడిపి ఇన్చార్జి ముమ్మడి కృష్ణరెడ్డి, స్థానిక టిడిపి నాయకులు బాబు, హేమ సుందర్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి

**జయంతి నివాళులర్పించిన బిజెపి నాయకులు నేతలు**






తాండూరు, జూలై 6 (రిపబ్లిక్ న్యూస్)

ఒకే దేశం, ఒకేప్రధాని, ఒకే రాజ్యాంగం శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయమని అది ప్రస్తుతం అమలు చేయడం జరిగిందని బీజేపీ నాయకులు అన్నారు. ఆదివారం ఆయన జయంతి సందర్భంగా తాండూరు పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో .శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి జయంతి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు యు రమేష్ కుమార్, నాగారం మల్లేశం, బంటారం బద్రేశ్వర్, గాజుల శాంత కుమార్ తదితరులు మాట్లాడుతూ దేశం మొత్తానికి హిందువులకు, ముస్లింలకు ఒకేవిధమైన పౌరసత్వం ఉండాలని ఉద్ఘటించారు. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కలిగించే ఆర్టికల్ 370ని కాంగ్రెస్ పార్టీ విధానాన్ని ముఖర్జి వ్యతిరేకించారు. దేశ విభజన, భెంగాల్ విభజన డాక్టర్‌శ్యాంప్రసాద్ ముఖర్జి వ్యతిరేకించారన్నారు. ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని అంటూ ఏక్ భారత్ అనే నినాదంతో అందరిని ఏకతాటిపై తీసుకురావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అన్నారు. దేశంలో మోడీ అవలంబిస్తున్న విధానం కూడా డాక్టర్‌శ్యాంప్రసాద్ ముఖర్జి ఆశాలి అని అన్నారు రానున్న రోజులో కూడా దక్షిణ భారతదేశంలో కూడా ఆయన విధానాల ప్రకారం పాలన కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ సీనియర్ నాయకులు గాజుల శాంత్ కుమార్ , జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్ ,తాండూర్ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, చిదిరి ప్రకాష్, కార్యదర్శి చందు ,జిల్లా ఎస్ సి మోర్చా ఉపాధ్యక్షులు బండారి శ్రీకాంత్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు షాబుదిన్,తాండూరు మండల ప్రధాన కార్యదర్శి మఠం మల్లు కార్యకర్తలు బబ్లూ తదితరులు ఉన్నారు

# సంగారెడ్డి జిల్లాలో మూడు డెంగ్యూ కేసులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై07రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి జిల్లాలో కొత్తగా మూడు డెంగ్యూ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డిలోని సోమేశ్వర వాడలో ఒకటి, ఇస్నాపూర్లో ఒకటి, రామచంద్రపురం పరిధిలోని వెలిమెల గ్రామంలో ఒకటి నమోదు అయ్యానని పేర్కొన్నారు. ప్రజలు ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు.

# పట్టణ నాయకులు మధ్య ఘనంగా నారాయణఖేడ్ ఎస్ఐ విద్యా చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై07రిపబ్లిక్ న్యూస్ నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ పట్టణం పరిధిలో ఎస్ఐ కార్యాలయంలో ఆదివారం స్థానిక ఎస్ఐ విద్యా చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ వై.పండరి, రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ గౌస్ చిస్తీ,జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, జిల్లా, జిల్లా చైర్మన్ బి అఖిల్, నాగల్గిద్ద మండల అధ్యక్షులు వినోద్ కూమార్,న్యాక్కల్ మండల అధ్యక్షులు నవీన్, ఖేడ్ సీనియర్ జర్నలిస్టు విఠల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంతోనే పేదల సంక్షేమం

**- రాష్ట్ర అభివృద్ధిపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి**

**- ఏడాదిలోనే నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు**

**- శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి**





మహానంది, జూలై 6, (రిపబ్లిక్ న్యూస్):

కూటమి ప్రభుత్వంతోనే పేదల సంక్షేమం సాధ్యమని, రాష్ట్ర అభివృద్ధిపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. తమ్మడపల్లె గ్రామంలో ఆదివారం రాత్రి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఇంటింటికి పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో అభివృద్ధి కనిపిస్తుంది అన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే శ్రీశైలం నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా ఇచ్చిన ప్రతి హామీకి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామాల్లో ప్రజలు మా దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, టిడిపి మండల కన్వీనర్ కంచర్ల శివ శంకర చౌదరి, మండల నాయకుడు సీతారామపురం శ్రీనివాస రెడ్డి తమ్మడపల్లె నాయకుడు శ్యామల జనార్దన్ రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జి నరాల మౌళీశ్వర రెడ్డి, మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున రావు, మండల నాయకులు మురారి, పెద్ద మురళీ, రంగస్వామి, రాముడు, క్రాంతి కుమార్, కిలారి వెంకటేశ్వర్లు, మహానంది సుదర్శన్, జనసేన నాయకులు మారెడ్డి రామయ్య, నల్లబోతుల మల్లికార్జున, మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకు ఘన స్వాగతం పలికిన డబ్బాకుపల్లి పెంటేల వారి గూడెం గ్రామ ప్రజలు



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 6 (రిపబ్లిక్ న్యూస్)**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం వత్సవాయి మండలంలో డబ్బాగుపల్లి మరియు పెంటేల వారి గూడెం గ్రామంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో మండల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించిన ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొనడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి పాలన, జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాలనలో గ్రామాలు ప్రగతి పదములో ముందుకు అడుగులు వేస్తున్నాయని ప్రతి ఇంట్లో పాలనపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ పాలనతో సంతోషంగా ఉన్నట్టు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# భారతదేశానికి బాబూ జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చాలా గొప్పవి.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 6 (రిపబ్లిక్ న్యూస్):** నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం లో బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండల కృష్ణకుమారి కూటమినేతలు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం పోరాడారని తెలిపారు. వారి హక్కుల కోసం ఆయన జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయ కంగా నిలుస్తుందని ఆయన సేవలను కొనియాడారు.

# సామాజిక న్యాయానికి మరో పేరు బాబు జగజ్జీవన్ రామ్

## -ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 6 (రిపబ్లిక్ న్యూస్)**జగ్గయ్యపేట పట్టణంలోని RTC బస్టాండ్ సమీపంలోని మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పూలమాలలు వేసి గౌరవంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూబాబు జగజ్జీవన్ రామ్ సామాజిక న్యాయానికి మరోపేరు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వానికి ఆయన చేసిన పోరాటం చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుంది అని అన్నారు. ఆయన చూపిన మార్గం వెనుకబడిన ప్రతి పౌరుడికి భరోసా, ప్రేరణ. బాబు జగజ్జీవన్ రామ్ గారు ఆశయాలనే మన స్ఫూర్తిగా తీసుకుని ప్రతి కుటుంబంలో వెలుగులు నింపేలా కృషి చేయాలి. సమాజంలో చివరి వ్యక్తి సైతం గౌరవంగా జీవించే స్పృహను కలిగించాలన్నది మనందరి బాధ్యత" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కౌన్సిలర్స్ నియోజ కవర్గ ఎస్సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం.





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 6 (రిపబ్లిక్ న్యూస్):** నందిగామ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, పార్టీ నాయకులతో కలిసి పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి గాంధీ సెంటర్లోని బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రావు మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అనగారినవర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహానీడని, స్వతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా రాజకీయ నాయకుడిగా దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీ యం అని కొనియాడారు. భారత పార్లమెంట్లో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించ డమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో మనమంద రం అభివృద్ధి చెందాలని కోరారు. ఆయన ఆశయాలు కు అనుగునంగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు.

# ప్రమాణ పూర్తిగా ఇకపై వివాదాలకు గొడవలకు దూరంగా ఉంటాం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిది, జులై 6 (రిపబ్లిక్ న్యూస్)**



అంటున్న గత కేసుల నేపథ్యంలో సమశ్యాత్మక వివాదాల్లో చర్యల లో పాల్గొన్న వ్యక్తులు నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో చెడు నడత కలిగి, వివిధ కేసులలో ఎదుటివారిపై ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్న వారందరికీ ఈరోజు పోలీసు వారు కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ఈ క్రమంలో వారందరూ కూడా ఇకపై ఎటువంటి వివాదాలకు పోకుండా మంచిగా ఉంటామని ప్రమాణం చేసినారు. ఈ సందర్భంగా నందిగామ పోలీసు వారు మాట్లాడుతూ నందిగామ టౌన్ మరియు మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేదని అటువంటి చర్యలు చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా నందిగామ టౌన్ సిఐ వైవిఎల్వి నాయుడు , ఇతర సిబ్బంది కౌన్సెలింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఈ నెల 7వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 6 (రిపబ్లిక్ న్యూస్)**

ఈ నెల 7వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కా రానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను %వీవవఎశీయఎ.ఖజూ.స్త్రశీజ.అఅ% వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చుని. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చున్నారు.

# అణగారిన వర్గాల గొంతుక బాబు జగ్జివన్ రామ్ సేవలు చిరస్మరణీయం

## సామినేని ఉదయభాను.



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 6 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మర ణీయమని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్యపేట పట్టణం లోని బస్ స్టాండ్ సెంటర్ నందు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావు డని, ఆయన సేవలు చిరస్మరణీ యమని అన్నారు. ఆయన మార్గం ఎప్పటికీ ఆచరణీయ మని అన్నారు. మంచి జాతీయ నాయకుడుగా, పార్లమెంట్ సభ్యులుగా, కేంద్ర మంత్రిగా అణగారిన వర్గాల అణగారిన వర్గాల గొంతుకై వారి అభ్యున్న తికి, అభివృద్ధికై కృషి చేశారని అన్నారు. ఆయన తన రాజకీ య జీవితంలో దేశానికి ఎనలేని సేవలు అందించారని, ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, కౌన్సిలర్లు పందుల రోశయ్య, కొలగాని రాము, కాశీ కిషోర్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మాజీ కౌన్సిలర్లు మహమ్మద్ జాన్ భాషా, మారిశెట్టి కోటేశ్వరరావు, శేషం ప్రసాద్, జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణ జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్, ప్రభుత్వ హాస్పిటల్ మాజీ చైర్మన్ కఠారి లక్ష్మణ్ ఆర్య ( హరిబాబు), మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ ఇరుగు రవీంద్ర, జనసేన పార్టీ నాయకులు చెరుకుమల్లి రాంబాబు, అన్నేపాక నరసింహారావు, మంగళంపల్లి ప్రకాశరావు, ఆవాల భవానీ ప్రసాద్, చిలుకూరి శ్రీనివాసరావు, పొలంపల్లి బాలకోటి, ఆనంగి శ్రీనివాసరావు, న్యాయవాది పూల నాగరాజు, గొల్లపూడి ముక్తేశ్వర రావు, మేడూరి వెంకటాద్రి (బబ్లు), గోలి శ్రీనివాసరావు, జాగు జనార్ధన్ రావు, పాటి సాంబ, వీర్ల రాంబాబు, కందుల నరసింహా రావు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ సంక్రమిత వ్యాధుల దినోత్సవం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 6 (రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ సంక్రమిత వ్యాధుల దినోత్సవం పురస్కరిం చుకొని ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం జులై ఆరో తారీఖున ఉచిత రాబిస్ వ్యాధి టీకాల కార్యక్రమంలో పాల్గొన్న నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి. అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ పెంపుడు జంతు వులు ఆరోగ్యంగా ఉంటేనే మనుషులు కూడా ఆరోగ్యంగా ఉంటారని అదేవిధంగా మనుషులకు ఏ విధముగా నయితే పోలియో మేజిల్స్, ఫాక్స్ రాకుండా టీకాలు వేస్తున్నారు అదేవిధంగా పశువులకు కూడా క్రమం తప్ప కుండా పెంపుడు జంతువు లకు టీకాలు ఇప్పించడం వల్ల మనుషులకు వచ్చు జబ్బులను నివారించవచ్చునని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో సుమారు 64 కుక్కలకు మూడు పిల్లులకు యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిడి మోజెస్ వెస్లీ, ఏడి బత్తుల వెంకట్రావు, పశుసంవర్ధక శాఖ డాక్టర్లు ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రంగుల తీరానికి రంగం సిద్ధం.!

**- కృష్ణా తీరం బెరం పార్కులో ఈ నెల 13న పెయింటింగ్ పోటీలు**

**- ఔత్సాహికులు పెద్దఎత్తున పాల్గొని కళా ప్రతిభను ప్రదర్శించాలి - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 6 (రిపబ్లిక్ న్యూస్)**





కృష్ణాతీరంలో కళాత్మక సౌందర్యంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలతో పాటు సామాజిక భాగస్వామ్యం కీలకమైన అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంపొందిం చి ప్రోత్సహించేందుకు, పర్యా టకులకు కొత్త అనుభూతులను పంచే లక్ష్యంతో ఈ నెల 13న హరిత బెరం పార్కులో ఫ్లోర్ పెయింటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఆదివారం కలెక్టర్ లక్ష్మీశ హరిత బెరం పార్కులో జరిగిన యోగా కార్యక్రమంలో పాల్గొని అధికారులు, ఔత్సాహికులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. అనంతరం పెయింటింగ్ పోటీలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ ఆదివారం ఉదయం 6.30 గంటలకు విజయవాడ నగరపాలక సంస్థ, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో పెయింటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047, పీ4 (ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యం) విధానం, సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్, స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర, సేవ్ వాటర్, రెడ్యూస్ - రీయూజ్ - రీసైకిల్, హరితాంధ్ర అంశాలపై పోటీలు ఉంటాయన్నారు. తమ కళాప్రతిభకు పదునుపెట్టి ప్రజలను జాగృతం చేసేలా పెయింటింగ్ వేసి, తీరానికి కొత్త శోభను తీసుకురావాలన్నారు. ఈ పోటీల్లో ఔత్సాహికులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. విజేతలకు నగదు బహుమతులతో పాటు అవార్డులతో సత్కరించడం జరుగుతుందన్నారు. చిన్నారులకు డ్రాయింగ్ పోటీలు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పోటీలకు సంబంధించిన వివరాలకు 7075196840 నంబరులో సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**మన దేహం కోసం.. మన కోసమే నిత్య యోగా:**

యోగా అనేది ఎవరి కోసమో కాదని.. మన దేహం కోసం, మన కోసమేనని.. మనం ఆరోగ్యంగా ఆనందంగా జీవించాలంటే నిత్య జీవితంలో ప్రతిరోజూ కొంత సమయాన్ని యోగాకు కేటాయించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏ పనైనా చేయగలం.. అదే లేనప్పుడు ఒక్క అడుగూ ముందుకు పడదు.. అందుకే బద్ధకానికి బందీ కాకుండా ఒక్క క్షణం ఆలోచించి, యోగాకు చేరువకావాలని సూచించారు. ఉదయాన్నే ఓ ముప్పావుగంట సమయాన్ని యోగాకు కేటాయించడం ద్వారా ఆ రోజు మనం చేసే ప్రతిపనినీ ఏకాగ్రత తో బాగా చేయగలుగుతామని.. తద్వారా మంచి ఫలితాలు కూడా సొంతమవుతాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, జిల్లా ఆయుష్ అధికారి డా. రత్న ప్రియదర్శిని, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో తరుణ్ కాకాని, ఏపీటీడీసీ డివిజనల్ మేనేజర్ పి.కృష్ణచైతన్య, యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు అనే ఇంటి ఇంటికి మన ప్రభుత్వం కార్యక్రమం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 6 (రిపబ్లిక్ న్యూస్)**

తెలుగుదేశం పార్టీ ఆదేశాను సారం, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా, కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు అనే ఇంటి ఇంటికి మీ ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నందిగామ శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సాధికార సారధి ఇంచార్జ్ రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర మహిళా కార్యదర్శి నందిరాజు కల్పన కోర్ కమిటీ సభ్యులు ప్రకాష్ నందిరాజు లు పాల్గొని వారికి నిర్దేశించిన ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్లి సంవత్సర కాలంగా ప్రభుత్వం చేసిన సంక్షేమాలు అభివృద్ధి పనులు తెలుపుతూ రాబోయే కాలంలో జరగబోవు సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ అంతేకాకుండా వారికి ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకొని వాటిని మై టిడిపి యాప్ ద్వారా సంబంధిత నాయకులకు అధికారులకు పంపడం జరిగిందని, తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. "సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించడం తో పాటు, పాలనలో జవాబు దారీతనం, పారదర్శకతను నిర్ధారించడమే కూటమి లక్ష్యం, అని తెలిపారు. ఈ క్రమంలో నాగలక్ష్మీ దేవి, వల్లి, జ్యోతి, లక్ష్మీనారాయణ, మూర్తి, వాచస్పతి, మేఘన, శర్మ తదితరులు పాల్గొన్నారు

# అన్నమయ్య జిల్లా ఎస్పీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

## బాధితులు భారతీయ అంబేద్కర్ సేన,వ్యవస్థాపకులు పి టీఎం శివప్రసాద్

- బుద్ధుని తల నరికినోళ్లను పట్టుకొమ్మంటే, మాపై కేసులు కట్టించారు
- పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి దురుసుగా ప్రవర్తించి, గాయపరిచారు
- గుండె జబ్బు పేసెంట్ ను టాబ్లెట్స్ వేసుకోవాలి అని చెప్పినా వదలలేదు. ఉచ్చ పోయడానికి కూడా పంపలేదు
- ఆవేదన వ్యక్తం చేసిన బాస్ అధినేత శివప్రసాద్



**మదనపల్లి ( రిపబ్లిక్ న్యూస్) జూలై 6**
అన్నమయ్య జిల్లా ఎస్పీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాడని, బుద్ధుని తల నరికి, తల – మొండెం వేరు చేసిన మతోన్మాదుల్ని పట్టుకోమని నిరసన తెలిపితే, మమ్మల్ని తీసుకోచ్చి స్టేషన్ లో నిర్భందించని ఆదేశాలు ఇచ్చారని భారతీయ అంబేద్కర్ సేన (బాస్) వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్ మీడియాతో చెప్పారు. బుద్ధుని విగ్రహం తల నరికిన ఉదంతంపై నిరసన దీక్ష చేపట్టిన శివప్రసాద్ ను అరెస్టు చేసి, దీక్ష భగ్నం చేసేందుకు నిన్న మధ్యాహ్నం నుండి పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. కొంచెం దురుసుగా కూడా ప్రవర్తించారు. నిరసన కారులు భీస్మించి కూర్చోవడంతో పోలీసులు వెనకడుగు వేశారు.ఆతర్వాత పోలీసులు ఎస్పీ ఆదేశాలతో రెచ్చి పోయారని, తనను ఎస్ఐ గదిలో రెండు గంటల పాటు నిర్భందించారని శివప్రసాద్ చెప్పారు.



# మామిడి పండ్ల గుజ్జు పరిశ్రమ ఆకస్మిక తనిఖీ

### ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సెక్రటరీ చిరంజీవి చౌదరి తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

### -మామిడి కోతలు ముగిసే వరకూ గుజ్జు పరిశ్రమలు మామిడి పండ్లను కొనుగోలు చేస్తాయి -ఐఎఫ్ఎస్ అధికారి చిరంజీవి చౌదరి







**గుడిపాల మండలం 5 జులై ( రిపబ్లిక్ న్యూస్ ) :**
గుడిపాల మండలంలోని ఫుడ్ అండ్ ఇన్స్ మామిడి పండ్ల గుజ్జు పరిశ్రమను,ఐఎఫ్ఎస్ అధికారి చిరంజీవి చౌదరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెక్రటేరియట్ నుంచి వచ్చిన ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ విభాగ అధికారిగా ఆయన, పరిశ్రమలోని ప్లాంటును పరిశీలించి వివిధ అంశాలపై సమగ్ర సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. రైతులు అధికారితో మాట్లాడుతూ తమ ఆవేదనను ఈ విధంగా వ్యక్తం చేశారు. ఈ ఏడాది గాలివాన, వర్షాలను తట్టుకుని మామిడి పంట సురక్షితంగా చేతికొచ్చిందని మొదట రైతులు ఆనందించినా, ఇప్పుడు మార్కెట్లో గిట్టుబాటు ధరల లభ్యం లేక తీవ్ర నిరాశలో ఉన్నారు అని అన్నారు. మండలం లోని గుజ్జు పరిశ్రమల వద్ద మామిడి పండ్లతో నిండిన లారీలు, ఆటోలు, ట్రాక్టర్లు కిలోమీటర్ల మేర బారులు తీరిన దృశ్యం కనిపిస్తోంది. మామిడిపండ్లను పరిశ్రమలో అన్లోడ్ చేయడానికి రెండు నుంచి మూడు రోజుల వరకూ సమయం పడుతున్నందున, వాహనదారులు మరియు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పండ్లకు తగిన ధర లభించకపోవడం, అదే సమయంలో తక్కువ ధరకు అమ్మకానికి అమ్ముడవుతున్న వాస్తవం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. కష్టపడి పండించిన పంటకు మార్కెట్లో న్యాయమైన ఆదరణ లేకపోవడంతో, మామిడి రైతులు అసంతృప్తితో ఉన్నారు. ఐ.ఎఫ్.ఎస్ అధికారి రైతులు అధైర్యపడవద్దు అనీ భరోసా ఇచ్చారు , ఈ సంవత్సరం మామిడి కోతలు ముగిసే వరకూ గుజ్జు పరిశ్రమలు మామిడి పండ్లను కొనుగోలు చేస్తాయని తెలిపారు. అలాగే ప్రతి కిలో మామిడి పండ్ల పరిశ్రమలతో పాటు ప్రభుత్వం నుండి రూ.4 చొప్పున సబ్సిడీ అందిస్తుందని అన్నారు. రైతుల వ్యయ భారం పై అవగాహన కలిగించేందుకు, ఒక ఎకరం మామిడి సాగుకు సంబంధించిన ఖర్చులను దుక్కి దున్నే సమయంలో నుంచి మామిడి కోత వరకు వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ అధికారి చిరంజీవి చౌదరితో పాటు చిత్తూరు కలెక్టర్ సుమిత్ర కుమార్ , గుడిపాల తహసిల్దార్ పి.శ్రీనివాసులు, డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మి, వీఆర్వోలు దశరథం, కరుణాకరన్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 10వ తేదీన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్....

### ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పిటీఎం నిర్వహణ

### తిరుపతిజిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి, జులై 6 (రిపబ్లిక్ న్యూస్)**
జిల్లావ్యాప్తంగా జూలై 10 వ తారీఖున టాలెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పాత్రికేయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది విద్యాశాఖ తరఫున మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం కూడా రాష్ట్రవ్యాప్తంగా జూలై 10వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సత్యసాయి జిల్లాలో ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. జిల్లా స్థాయిలో ఇన్చార్జి మినిస్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.తిరుపతి జిల్లాలో కూడా సర్పంచ్ మొదలుకొని ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు (ప్రైవేట్, ప్రభుత్వ), జూనియర్ కాలేజీలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఇది ఒక పండుగ వాతావరణంలో, సమగ్ర విద్యా అభివృద్ధికి దోహదపడే విధంగా నిర్వహించనున్నామన్నారు.ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం భోజనం సమయం వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు తల్లిదండ్రులు విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి సహపంక్తి భోజనాన్ని కూడా చేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం భోజనం పై తల్లిదండ్రుల నుండి అభిప్రాయాన్ని కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకోసం మెనూ కూడా నిర్ణయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు హెూలీ స్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టులను అందజేయడం జరుగుతుందన్నారు.ఇప్పటికే జిల్లాలో సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్ లను అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో



పాల్గొనే పిల్లలు ప్రభుత్వం అందించిన యూనిఫామ్ ధరించి పాల్గొంటారన్నారు. తల్లికి వందనం కింద తల్లుల ఖాతాలో మొత్తాలను ఇదివరకే జమ చేయడం జరిగిందన్నారు. ఆధార్ అప్డేట్ చేయని వారికి పదో తారీకు లోపు అప్డేట్ చేసుకుంటే సదరు మొత్తాలు వారి ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆధార్ తదితర సాంకేతిక సమస్యలతో జమ కాని వారికి మరో రెండు,మూడు వారాల్లోపు వాటిని సరిచేసి వారి ఖాతాల్లో సంబంధిత మొత్తాలను జమ అయ్యేలా చర్యలు తీసుకుంటారన్నారు.ఈ కార్యక్రమంతో పాటు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు "ఏక్ పేడ్ మాకే నామ్ పర్"అంటే తల్లి పేరుతో ఒక మొక్కను కూడా అందించి నాటడం జరుగుతుందన్నారు. ఇందుకోసం సామాజిక అటవీ విభాగం, విద్యా శాఖ సమన్వయంతో అన్ని పాఠశాలలకు మొక్కలను సరఫరా చేయడం జరిగిందన్నారు. అలాగే తల్లికి వందనం సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరించి వారి ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల తో కూడా రేపు, ఎల్లుండి చర్చించి వారిని కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేస్తున్నామన్నారు. వారికి ఎక్కడైనా స్థల సమస్య ఉంటే, అలాంటివారు మూడు నాలుగు పాఠశాలలు, కాలేజీలు కలిసి ఒక స్థలాన్ని ఎంపిక చేసి కార్యక్రమాన్ని నిర్వహించుకునేందుకు కూడా తాము అనుమతిస్తున్నా మన్నారు. తల్లిదండ్రులే ఒక దరఖాస్తును విద్యార్థుల వివరాలతో పూరించి పంపించేలా వినూత్నంగా కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. విద్యార్థులు స్వయంగా తల్లిదండ్రులను ఆహ్వానిస్తారన్నారు. ప్రతి పాఠశాలలో జరుగుతున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని డాక్యుమెంటేషన్ కూడా చేస్తున్నామని,ఇందుకోసం 30 సెకండ్ల వీడియోక్లిప్, మూడుఫోటోలు అప్లోడ్ చేసేలా డాక్యుమెంట్ చేసి, రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా విద్యాశాఖ ప్రణాళిక రచించిందన్నారు.ఇందుకు సంబంధించిన ట్రైల్ రన్ కూడా 8,9వ తేదీల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు.

పాఠశాల విలీనానికి సంబంధించి పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ, గత ఏడాది రేషనలైజేషన్ పద్ధతిన 534 పాఠశాల విలీనం చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామపంచాయతీలలో మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయడం వల్ల అదనంగా ప్రతి క్లాసుకు ఒక టీచర్ రావడం జరుగుతుందన్నారు.గతంలోఆరు సబ్జెక్టులు ఉంటే అన్నింటికీ ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఒకే క్లాస్ టీచర్ ఉండేవారన్నారు. దానిని సంస్కరించడంలో భాగంగా మోడల్ ప్రైమరీ స్కూల్ చేస్తున్నామన్నారు. మూడు నుండి 5వ తరగతి విద్యార్థులను ఇక్కడ ఉంచడం జరుగుతుందన్నారు. తద్వారా నాణ్యత గా బోధన జరుగుతుందనేది దీని ఉద్దేశ్యమన్నారు. ఏ పాఠశాలను కూడా మూసి వేయడం జరగదని, ఒకటి, రెండవ తరగతి తర్వాత ఎక్కువ దూరం ఉంటే అలాంటి విద్యార్థులకు నెలకు 600 రూపాయల చొప్పున రవాణా చార్జీని కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ అంశంలో జరగనున్న మంచిని గురించి ప్రజలకు కూడా వివరించడం జరుగుతుందన్నారు.జిల్లాలో 650 మోడల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐవో రాజశేఖర్, సమగ్ర శిక్ష సీఎండీ సురేష్, సూపరింటెండెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ స్థానిక సంస్థల పాత్ర అంశంపై సదస్సుకు

## రాష్ట్రం నుంచి హాజరైన నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 6 (రిపబ్లిక్ న్యూస్)**
కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో "రాజ్యాంగం, ప్రజాస్వా మ్యం, దేశ నిర్మాణం లో పట్టణ స్థానిక సంస్థల పాత్ర" అంశంపై సదస్సుకు రాష్ట్రం నుంచి హాజరైన నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి. ఈ సదస్సు జూలై 3, 4 తేదీల్లో హర్యానా లోని, గురుగ్రామ్ లో భారత పార్లమెంటు హర్యానా ప్రభుత్వ సహకారంతో. దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పట్టణ స్థానిక సంస్థల చైర్మన్ లకు ఈ సదస్సు పై అవగాహన కల్పించడం కోసం రెండు రోజులు జాతీయ సమావేశా లు జరిగాయి . ఈ సమావేశా లకు ఏపీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, డిప్యూ టీ చైర్మన్లను నామినేట్ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కు అవకాశం దక్కింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ తెలుగువారి కీర్తి ప్రతిష్టలకు సూచిక హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆయన్ని కలవడం నిజంగా చాలా ఆనందదాయకంగా ఉంది. అలాగే కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో ముందుకు వెళుతుందని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, స్థానిక శాసన సభ్యురాలు, తంగిరాల సౌమ్య ఆధ్వర్యం లో నందిగామ పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుం దని తెలిపారు.

# 11 వ క్లస్టర్ ఇన్చార్జ్ కన్నన్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వేలో తెలుగు తమ్ముళ్లు





**కుప్పం (రిపబ్లిక్ న్యూస్) జూలై 6** కుప్పం పట్టణం మోడ్రన్ కాలనీ, దలవాయి కొత్తపల్లి ప్రాంతాలలో 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గడపగడపకు వెళుతూ ప్రజల సమస్యలను విచారిస్తూ, సంవత్సర కాలంగా తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న పరిపాలనపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో టిడిపి అధికారం చేపట్టి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాలనలో ప్రజలను భాగస్వాములు చేయాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి ఇంటింటి సర్వేకి పిలుపునిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ క్లస్టర్ ఇన్చార్జి తిరుమగళ్, డీకేపల్లి యూనిట్ ఇంచార్జ్ నబి, బూత్ కన్వీనియర్ గనివుల్లా, కో కన్వీనర్ అంజద్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, మైనారిటీ యూత్ అధ్యక్షులు అస్లాం, స్థానిక మహిళ అధ్యక్షురాలు షహనాజ్, నాయకులు సోమశేఖర్, ఫరూక్, సమీర్, ఫైరోజ్, ఆర్ముగం, షణ్ముగం నాయుడు, డీకే పల్లి మణి, ఇర్ఫాన్, ప్రకాష్, రవి, సురేష్, స్వామి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలు

### మేళ తాళాలతో భక్తులు కోలాహలంగా పీర్ల బాబయ్యల ములాఖత్



**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) జులై 06**
ఆదివారం రామసముద్రం మండల కేంద్రంలో త్యాగానికి ప్రతీక మొహరం పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో మండలంలో నిర్వహించుకున్నారు. మండలంలోని తిరుమల రెడ్డిపల్లి,ఆర్ నడింపల్లి, రామసముద్రం దిగువపేట, ఎగువ పేట తదితర గ్రామాలలో మొహరం వేడుకలను అంగరంగ వైభవంగా యువకులు ఉత్సాహంలో రంగులు చెల్లుకుంటూ భక్తిశ్రద్ధలతో నిర్వహించినారు. పీరును రంగురంగుల పూలతో,బాసికములతో ప్రత్యేకంగా అలంకరించి, శనివారం రాత్రి గుండం ఏర్పాటు చేసి,పీర్లను పురవీధులలో మేళతాళాలు,డప్పుల మధ్య ఊరేగించినట్లు పీర్ల మఖాను పెద్దలు తెలిపారు.ఆదివారం రోజు గ్రామ పురవీధులలో పీర్లను ఊరేగించిన అనంతరం జల్ది కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ ఊరేగింపు నందు హిందూ,ముస్లింలు ఐకమత్యంగా డప్పులు, వాయిద్యాల మధ్య నాట్యములు చేస్తూ,కోలాహలంగా మొహరం పండుగను నిర్వహించుకున్నారు. గ్రామాలలో నిర్వహించే పీర్ల పండుగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై రమేష్ బాబు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైసీపీ సీనియర్ కార్యకర్త షేక్ ఫిరోజ్ ను పరామర్శించిన మదనపల్లె వైయస్సార్సిపి ఇన్ చార్జి నిస్సార్ అహమ్మద్....





**మదనపల్లి( రిపబ్లిక్ న్యూస్) జులై 6**ప్రమాదంలో గాయపడి శస్త్రచికిత్స చేయించుకు వైసిపి సీనియర్ కార్యకర్త షేక్ ఫిరోజ్ ను మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పరామర్శించారు.మదనపల్లె రూరల్ కొత్తిండ్లు పంచాయతీకి చెందిన షేక్ ఫిరోజ్ ఇటువల జరిగిన ప్రమాదంలో గాయపడి,కాలికి శస్త్రచికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఫిరోజ్ ఇంటికి వెళ్ళి పరామర్శించి,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.నిస్సార్ అహమ్మద్ తోపాటు రాష్ట్ర యూత్ జాయింట్ సెక్రటరీ ఇర్ఫాన్,హబీబ్, బస్రీ,శంకర, గరీబునిసా,నూరుల్లా, విజయ్,సల్మాన్,మన్సూర్,అజ్మతుల్లా, కిషోర్,యూనస్,నర్సింహులు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి ఎంతో విశిష్టమైనది...



**రామసముద్రం( రిపబ్లిక్ న్యూస్) జూలై 6**
రామసముద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో హిందువుల మొదటి పండుగ తొలి ఏకాదశి ఎంతో విశిష్టమైనదని,ఈ పర్వదినంతోనే పండగలు మొదలవుతాయని ఆలయ అర్చకులు కులశేఖర్ బట్టర్ పేర్కొన్నారు. తొలి ఏకాదశి పండుగ రోజున స్వామికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి హెూమం,ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఆలయంలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో భక్తులు పాల్గొన్నారు.ఆలయ అర్చకులు తీర్థ,ప్రసాదాలు అందించి,తొలి ఏకాదశి విశిష్టత,ఈ రోజు ఎలాంటి నియమాలు పాటిస్తే మంచిదనే విషయాన్ని వివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా తొలి ఏకాదశి పవిత్రత, విశిష్టత తెలియజేశారు. హిందువులు ఎంతో పవిత్రతో జరుపుకోవడమే కాకుండా సంస్కృతిలో తొలి ఏకాదశికి విశేష స్థానముందనే విషయాన్ని తెలిపారు. గుడికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఏకాదశి రోజున స్వామి వారిని దర్శించుకుంటే అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకం.

# త్యాగానికి ప్రతీక మొహరం



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
ఆదిలాబాద్ జిల్లా బజార్ హతనూర్ మండలం లోని వర్తమాన్నూర్ గ్రామంలో మొహరం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు భక్తులు భక్తి శ్రద్దలతో కుల మత బేధం లేకుండా పిరిలకు మొక్కులు చెల్లించారు మలీదా అందించారు నెల మొదటి వారం నుండి ఐదు రోజుల పాటు ఘనంగా పిరిలను ఊరిగింపు చేస్తూ మొక్కులు చెల్లెస్తూ వారు మొక్కులు చెల్లించుకున్నారు కోరిన కోరికలను తీరుస్తూ భక్తులకు అభయాన్ని అందిస్తున్నారు. హుస్సేన్ హుస్సేన్ అంటూ గుండం ఎగురుతు ప్రజలు నృత్యలు చేస్తూ ఆనందించారు. ఈ పండగ ప్రతి సంవత్సరాలనుండి నుండి దీక్ష తో నిర్వహిస్తారు ఎవరైన మానసికంగా బాధపడుతున్న పిరిలు వారి సమస్యలను తీరుస్తూ వారికీ మార్గదర్శకాలుగా వున్నారు ఈ పండగ తో ప్రజలు సంతోషంగా నిర్వహించారు.

## వెల్గటూర్ లో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జులై 06( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్ )మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆద్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమర యోధుడు డా.బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి, నివాళులర్పించారు. అనంతరం దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపెల్లి సతీష్, మండల నాయకులు ఎనగందుల నరేష్ మండల, బచ్చల వినయ్, కుశనపెల్లి అశోక్, గజ్జెల రాజేష్, అరెల్లి మల్లేష్, కొత్తూరు భూమన్న, మేకల లక్ష్మణ్, కుశనపెల్లి రాజేందర్, యాకూబ్, పోగుల ప్రశాంత్, కుశనపెల్లి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్డర్ నెస్ రిసార్ట్ ను వెంటనే సీజ్ చెయ్యాలి

**బోటింగ్ ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు పరిహారం ఇవ్వాలి**

**కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్**



**వికారాబాద్ జిల్లా జూలై 6 (రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ మండల పరిధిలోని సర్పన్‌పల్లి ప్రాజెక్టు సమీపంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రిసార్ట్ ఏర్పాటు చేసి అందులో ఎలాంటి అనుమతులు లేకుండా బోటింగ్ నడుపుతు ఇద్దరి వ్యక్తుల మృతులకు కారణమైన వెల్డర్ నెస్ రిసార్ట్ ను సీజ్ చేసి నిర్వాహకుల పైన క్రిమినల్ కేసు పెట్టి అరెస్టులు చెయ్యాలనీ కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మల్కయ్య ఓ ప్రకటన లో సర్పన్‌పల్లి ప్రాజెక్టు వద్ద ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధికారుల నిర్లక్ష్యంతో ఇద్దరు మహిళ బీహార్ కు చెందిన పర్యటకుల ప్రాణాలు బలి తీసుకున్నా రిసార్ట్ నిర్వాహకుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి సీజ్ చేయాలి అని అన్నారు రిసార్ట్ నిర్వాహకులు ప్రభుత్వం నుండి అనుమతులు లేకుండానే నిర్వాహకులు ఇరిగేషన్ ప్రాజెక్టు జలాశయంలో బోటింగ్ నిర్వహిస్తున్న ఇరిగేషన్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు అటువైపు కూడా చూడడం లేదు చేతి వాటం అందుతుందనీ ఆరోపించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి.జిల్లా కలెక్టర్ వెంటనే సర్పన్‌పల్లి ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో రిసార్ట్ లలో పర్యటనలు చేసి,అశ్లీల కార్యక్రమాలు నిర్వహిస్తున్న అనుమతులు లేని నిర్వాహకుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆ యొక్క రిసార్టులను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని అన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలి

**సిఐటియు నాయకులు -కార్మిక సంఘం సమ్మె కరపత్రాల విడుదల**

**తాండూరు జూలై 6 (రిపబ్లిక్ న్యూస్)**
దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టే జులై 9 న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని, అలాగే పనిగంటలకు పెంచుతూ జారీచేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం తాండూరు పట్టణ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 9వ తారీఖున జరిగే కార్మిక సమ్మె కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన జీవో282 యాజమాన్యాలు తమ దోపిడినీ మరింత పెంచుకోవడానికి ఇచ్చిన ఆయుధం అని అన్నారు..ఈ నిర్ణయం వల్ల 100 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి మంగళం పాడినట్లు అయిందన్నారు.. ఒకవైపు ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ,మోడీ విధానాలకు తాము వ్యతిరేకమని చెప్తూనే మోడీ తెచ్చిన లేబర్ కోడ్ లలో పేర్కొన్న అంశాలను చాప కింద నీరులా ఇక్కడ అమలు చేస్తున్నారని విమర్శించారు.. మరోవైపు ఈ జీవోలో రోజుకు నాలుగు గంటల తర్వాత ఇచ్చే రెస్టు టైమును గంట నుండి అరగంటకు తగ్గించడం, లంచ్ బ్రేక్ ను 4 గంటలకు బదులుగా 6 గంటలకు పెంచడం దుర్మార్గమన్నారు.. కార్మిక వ్యతిరేకమైన ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.. ఈనెల 9న జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు కార్మికులు కర్షకులు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అంగన్ వాడి టీచర్స్ ఆశా వర్కర్స్ మున్సిపల్ వర్కర్స్ గ్రామపంచాయతీ మధ్యాహ్న భోజన వర్కర్స్ హమాలీ వర్కర్స్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ బస్ లారీ డ్రైవర్ ఆటో డ్రైవర్ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం కే చంద్రయ్య, సిఐటియు తాండూర్ మున్సిపల్ వర్కర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, బలరాం రాజు , రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ని సన్మానించిన తపస్

**ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తా -ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**





**తాండూరు జూలై 6 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం-(తపస్) సంఘం సభ్యులు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నీ ఘనంగా సన్మానించారు. ఆదివారం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తాండూరు పర్యటన నేపథ్యంలో తపస్ కార్యాలయానికి విచ్చేసిన చేవెళ్ళ ఎంపీ శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని తపస్ నియోజకవర్గ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తపస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల సమస్యలు వాటి పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి పాఠశాలకు మంచినీటి శుద్ధి యంత్రాలను అందివ్వాలని, ప్రతి పాఠశాలకు పిల్లలు ఆడుకోవడానికి ఆట సామాగ్రిని అందించాలని కోరారు. అలగే కేంద్రం ప్రకట తో ఉద్యోగస్తుల ఇన్కమ్ టాక్స్ లిమిట్ 12.50 లక్షలకు పెంచడం పై ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మాట్లాడిన ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గం అభివృద్ధి నిధుల నుండి ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైనటువంటి సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు డా.రాజశేఖర్ రెడ్డి, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్, భాజపా నాయకులు మిట్ట మహేశ్వర్ రెడ్డి, తపస్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మీకాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆనందం, జిల్లా మీడియా ఇన్చార్జ్ గాజుల బస్వరాజ్, జిల్లా బాధ్యులు జే.చంద్రశేఖర్, యాలాల,బషీరాబాద్ పెద్దేముల్,తాండూర్ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, గాజుల వీరేశం, జి రాజేష్, జి సంతోష్ కుమార్, సుంకరి రవి,కె.ప్రభాకర్ రావు ఇతర ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జులై 06( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గోపతి జనార్దన్ ఆధ్వర్యంలో మండలంలోని ముత్తునూర్ గ్రామంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ లో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలనను పురస్కరించుకొని స్థానిక వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో 11 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు మునిమడుగుల భూమేష్, చల్లా శ్రీనివాస్, దుంపటి కిరణ్, రాపాక నిఖిల్, ధనిశెట్టి సత్తయ్య, సంగ సత్తయ్య, నేరెల్ల తిరుపతి, సంగ రాకేష్, జుర్రు రాజు, కరిడి చక్రపాణి, ఆడెపు శ్రీధర్, బుద్దె ప్రసాద్, సంగ కారోబార్ తిరుపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఆవులు పట్టివేత

**- వాహనంపై కేసు నమోదు చేసిన పోలీసులు**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జులై 06 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం లోని రాయపట్నం గ్రామ చెక్ పోస్ట్ వద్ద ఆదివారం మధ్యాహ్నం ధర్మపురి పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, ఓ బొలెరో పికప్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న ఆవులను పట్టుకొని పరిశీలించగా, వాటికి ఎలాంటి పత్రాలు లేకపోవడం వల్ల కేసు నమోదు చేసి, బొలెరో వాహనం లోని ఎనిమిది ఆవులు, రెండు లేగ దూడలను గోశాలకు తరలించినట్లు ధర్మపురి ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ వెల్లడించారు.

# వైభవంగా లయన్స్ క్లబ్ 2025-26కు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం

**నూతన అధ్యక్షుడిగా శరణు బసప్ప**

**ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం, ఆర్థికంగా చేయూత**

**సమాజ సేవలో అగ్రస్థానం లయన్స్ క్లబ్**

**లయన్ హరినారాయణ్ భట్టాడ్**

**స్టేజి కింద నుంచున్న నేను ఈరోజు స్టేజ్ పైకి వచ్చా**

**లయన్ శరణు బసప్ప**









**తాండూరు జూలై 6 (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు లయన్స్ క్లబ్ ఆఫ్ 2025-26 సంవత్సరంకు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం వైభవంగా జరిగింది. ఆదివారం తాండూరు పట్టణం సల్ల గార్డెన్లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ హరినారాయణ్ భట్టాడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపిక అయిన లయన్స్ కార్యవర్గం సభ్యులచే ప్రమాణ స్వీకారాన్ని చేయించారు నూతన అధ్యక్షునిగా లయన్ శరణు బసప్ప, కార్యదర్శిగా లయన్ మంకాల నటరాజ్ , కోశాధికారి గా లయన్ బి. గౌరి శంకర్ వారి కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. ఈ సందర్భంగా మాజీ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ హరినారాయణ్ భట్టాడ్ మాట్లాడుతూ... లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరించాలన్నారు. గత ఐదు దశాబ్దాలుగా లయన్స్ క్లబ్ సమాజ సేవలో అగ్రభాగాన ఉందంటే అన్ని క్లబ్ సభ్యుల సమష్టి సహకారమే అన్నారు. అందులో తాండూరు లయన్స్ క్లబ్ కు ఉమ్మడి జిల్లాలోనే మంచి గుర్తింపు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. 50 యేళ్లలో ఎక్కడ లేని విధంగా సేవలను విస్తృతంగా చేపట్టి ఎన్నో అవార్డులు దక్కించుకోవడం గర్వకారణమన్నారు. అనంతరం క్లబ్ నూతన అధ్యక్షులు లయన్ శరణు బసప్ప మాట్లాడుతూ..లయన్స్ క్లబ్ నన్ను గుర్తించి ఈ పదవి ఇవ్వడం సంతోషకరంగా ఉందని అన్నారు. పది సంవత్సరాలుగా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. స్టేజి కింద ఉన్న నేను ఈరోజు స్టేజి పైన నించొని ఇలా మాట్లాడడం గర్వకారంగా ఉందని అన్నారు. ఇందుకు సహకరించిన పెద్దలకు పేరుపేరునా నమస్కారాలు తెలియజేశారు. నన్ను గుర్తించిన వారిలో కీర్తిశేషులు లయన్ కోట్రిక వెంకటయ్య గారు ఒకరని ఆయనను గుర్తు చేశారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన లయన్స్ క్లబ్ ను సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి లయన్స్ క్లబ్ కీర్తి ప్రతిష్టలను పెంపొందించేందుకు




కృషి చేస్తానని అన్నారు. అంతకుముందు నూతన కార్యవర్గం పేద విద్యార్థులకు చదువుకునేందుకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే పాఠశాల కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సన్మానించారు. అనంతరం నూతన కమిటీని పలువురు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, జోన్ ఛైర్మెన్ లయన్ రాజు భయంకర్, పిడిజి రమేష్ చంద్రపండిత్ , పిఆర్పి సల్ల దామోదర్, ఓం ప్రకాష్ సోమని, పాత కార్యవర్గ సభ్యులు లైన్స్ క్లబ్ , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిగాచి పరిశ్రమ ప్రమాద ఘటనపై కార్మిక సంఘాల రాష్ట్ర నాయకుల పర్యటన అడ్డుకున్న పోలీసులు..

**కార్మిక కుటుంబాలకు ఆదుకోవాలని ఆందోళన చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు..**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై07రిపబ్లిక్ న్యూస్**
పటాన్ చెఱువు నియోజకవర్గంలో పాశం మైలారం సిగాచి పరిశ్రమ దగ్గరవిలేకరుల సమావేశంలో మాట్లాడిన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ రామ కార్యదర్శి పి. శ్రీకాంత్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు, ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ టిసియూసి రాష్ట్ర అధ్యక్షులు సూర్యం బి బిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరయ్య టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు బోస్ ?సిగాచి పరిశ్రమ యాజమాన్యం పై క్రిమినల్ కేసు పెట్టి వెంటనే అరెస్ట్ చేయాలి..
?మృతి చెందిన బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి.
?సిగాచి ప్రమాద ఘటన పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి..డిమాండ్ చేశారు..

# నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి



**నంద్యాల క్రైం, జూలై 6, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహిచారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పి డి ఎస్ యు మద్దతు.

### - ఎస్ ఎం డి రఫీ

**నంద్యాల జులై 6 (రిపబ్లిక్ న్యూస్) :** కార్మిక చట్టాలను హరించే విధంగా తీస్తున్న లేబర్ చట్టాలను రద్దు చేయాలని వివిధ డిమాండ్లతో దేశవ్యాప్తంగా చేస్తున్న సార్వత్రిక సమ్మె కు పి డి ఎస్ యు మద్దతు తేపడం జరుగుతున్నదని ఈ సమ్మె లో నిరుద్యోగ యువత పాల్గొని జయప్రదం చేయాలని పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎం డి రఫీ తెలిపారు.. ఈ సందర్భం పిడిఎస్ యు అధ్యక్షుడు ఎస్.రఫీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పని గంటల విధానాన్ని పెంచి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా తెస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ దిశగా కేంద్రం అడుగులు వేస్తూ కారు చౌకగా అంబానీ,అదానీ లు అయిన కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్నది అన్నారు.విశాఖ ఉక్కును సైతం ప్రైవేటీకరణ చేస్తూ వేల కార్మికుల కుటుంబాలను రోడ్డున పడేసే ప్రయత్నం జరుగుతున్నదని అందుకు ఉదాహరణనే విశాఖ ఉక్కు సొంత గనులు కేటాయించకపోవడమే అన్నారు. అంతే కాకుండా నరేంద్ర మోడీ అధికారం లోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి అవన్నీ గాలి మాటలు లాగానే మిగిలిపోయాయి అని చిన్న తరహా పరిశ్రమలను మూత వేసి నిరుద్యోన్ని ఇంకా పెంచేశాడు అన్నారు.దేశంలో ఖాళీగా ఉన్న లక్షల ఉద్యోగాలను భర్తీ చేయకుండా కేంద్రం నిర్లక్ష్యం చేస్తున్నది అన్నారు.అంతే కాకుండా విభజన హామీలు ఒక్కటి నేటికి అమలు చేయలేదన్నారు.అందులో కడప ఉక్కు పరిశ్రమ ప్రధానమైనది అన్నారు.ఉక్కు పరిశ్రమ వస్తె ఇక్కడి ప్రాంత నిరుద్యోగ యువతకు లక్షల మందికి ఉద్యోగ,ఉపాధి లభిస్తుంది అన్నారు.కానీ కేంద్రం కడప ఉక్కు కు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రానికి ఏమాత్రం తీసిపోకుండా పనిగంటల విధానాన్ని ముందుగా పెంచడం దేశానికి నిదర్శనం అన్నారు.కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిలదీయకుండా ఊడిగం చేస్తున్నది అన్నారు.విభజన హామీలు రాబట్టడంలో విఫలం చెందిందని అన్నారు.కావున కేంద్రం నిర్లక్ష్యానికి రేపు దేశవ్యాప్తంగా కార్మిక,కర్షక,రైతాంగ,వ్యవసాయ కార్మిక రంగాలు చేస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిడిఎస్యు సంఘం మద్దతు తెలుపుతున్నదని ఈ సమ్మెలో నిరుద్యోగ యువత పాల్గొనాలని పిలుపునిస్తున్నామని అన్నారు.

## ఈ నెల 7న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక..

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల..జూలై..06 (రిపబ్లిక్ న్యూస్)**



ఈ నెల 7న సోమవారం ఉదయం 9-30 గంటలకు నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా meekosam.ap.gov.in లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు.అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. ఉదయం 9-30 గంటలకు అధికారులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అందరూ కలిసికట్టుగా అడుగు ముందుకు వేద్దాం

### రాబోయే స్థానిక పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధిద్దాం



**రామసముద్రం( రిపబ్లిక్ న్యూస్) జులై 06**రామసముద్రం మండల టీడీపీ నాయకులంతా కలిసికట్టుగా ఉంటేనే పార్టీకి మనుగడ ఉంటుందని మదనపల్లె నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గురుమూర్తి గౌడ్ అన్నారు.మండలంలో పర్యటించిన ఆయన గ్రామ కమిటీ అధ్యక్షుల ఎంపికను పరిశీలించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో అన్ని పంచాయతీల సర్పంచులు,ఎంపీటీసీలు,జడ్పీటీసీ స్థానాలు కైవసం చేసుకునేలా అధ్యక్షుల ఎంపిక చేసుకోవాలని కోరారు. ఓటమి ఎరుగని రీతిలో అందరూ తమ వంతు కృషి చేయాలని చెప్పుకొచ్చారు.

## విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి ఘనంగా స్వాగతం పలికిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**తిరుపతి జులై 6 (రిపబ్లిక్ న్యూస్)** నెల్లూరు జిల్లా పర్యటన నిమిత్తం ఆదివారం సాయంత్రం హైదరాబాదు నుంచి తిరుపతి విమానాశ్రయం చేరుకున్న విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారికి తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ఘనంగా స్వాగతం పలికారు.

# రాష్ట్ర స్థాయి చదరంగం టోర్నమెంట్ కు జిల్లా జట్టు ఎంపిక పోటీలు

**-13 సంవత్సరాల లోపు బాల బాలికలకు జిల్లాస్థాయి పోటీలు. .**

**ప్రారంభించిన జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల జూలై 6 (రిపబ్లిక్ న్యూస్) :**

ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 2,3వ తేదీలలో మచిలీపట్నంలో నిర్వహించనున్న 13 సంవత్సరాల లోపు బాల, బాలికల రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్ లో పాల్గొనే నంద్యాల జిల్లా జట్ల క్రీడాకారులను ఎంపిక చేయడం కోసం ఆదివారం నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో,స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ సాయి రోహిత్, ప్రముఖ సర్జన్ డాక్టర్ నీలా ప్రసాద్ అతిథులుగా పాల్గొని చెస్ బోర్డు పై పావులను కదిలించి పోటీలను ప్రారంభించారు.

ఈ పోటీలలో 100 మంది చదరంగం క్రీడాకారులు నంద్యాల జిల్లా వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు.



జిల్లాస్థాయి చదరంగం జట్టు ఎంపిక పోటీలు ప్రారంభిస్తున్న జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.

ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడాకారులు ఏకాగ్రతతో, క్రమశిక్షణ తో నిరంతరం సాధన చేస్తే విజయాలు లభిస్తాయని అన్నారు. చదరంగం క్రీడ మెదడు ను పదను పెట్టి బాలల మేధో సంపత్తి పెంచుతుందని అన్నారు.తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు.నెరవాటి కృష్ణ సాయి రోహిత్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు.తమ పాఠశాలలో చదరంగం పోటీలను నిర్వహించడానికి భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందజేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ సాయి రోహిత్, డాక్టర్ నీలా ప్రసాద్, జిల్లా వైద్య శాఖ కార్యాలయం ఏ.వో. డాక్టర్ భరత్, నేషనల్ ఆర్బిటర్ సుజాత, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి,క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## విజనరీ సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యం..

### అశోక్ నగర్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి టి.జి భరత్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 6)**

సీఎం చంద్రబాబు నాయుడు లాంటి విజనరీ లీడర్ నాయకత్వంలోనే రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో ముందుకు వెళుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 45వ వార్డు అశోక్ నగర్ లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఏ ఏ పథకాలు అందాయని అడిగి వివరాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం డబ్బులు తల్లుల అకౌంట్లో జమ చేశామని, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తామని ఆయన



చెప్పారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో చాలామంది పింఛన్లు కట్ చేశారని ఈ విషయాన్ని ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తున్నట్లు చెప్పారు. సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. తమ ప్రభుత్వంలో జరుగుతున్న మంచి పనుల వల్ల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలందరూ మెచ్చుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తమ పార్టీ నాయకులమందరం భాగస్వాములై ఇంటింటికి ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని వివరిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు చెప్పిన సమస్యలను నోట్ చేసుకొని వెంటనే వీటి పరిష్కారం కోసం తాము అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాణిక్యమ్మ, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, బూత్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లె మైఫోర్స్ నూతన అధ్యక్షుడిగా ఉమేష్ నియామకం.....

### రానున్న రోజుల్లో విస్తృతంగా మైఫోర్స్ చేపట్టనున్న కార్యక్రమాలు...

**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) జులై 6**

నేటి సమాజంలో తల్లితండ్రులు లేని ఆడపిల్లలను చదివించడం కోసం "మైఫోర్స్ విద్యా అభయం" పర్యావరణ పరిరక్షణలో భాగంగా పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో "పవనన్న ప్లాంటేషన్ డ్రైవ్" డ్రగ్స్ కి అడిక్టై ఉజ్వల భవిష్యత్తును కోల్పోతున్న యువతను క్రీడలవైపు మళ్ళించడానికి క్రీడలకు అడిక్ట్ చేయడం లక్ష్యంగా నిర్వహించబోతున్న "పవనన్న క్రికెట్ కప్" కార్యక్రమాల నిర్వహణ కోసం నూతన కమిటీలు నియమించిన మైఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు మైఫోర్స్ మహేష్.గత పది సంవత్సరాలుగా మదనపల్లి తో పాటు పడమటి నియోజకవర్గాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న "మైఫోర్స్" రానున్న రోజుల్లో తల్లి తండ్రి లేని ఆడపిల్లల విద్యకి అండగా ఉండడం కోసం "మైఫోర్స్ విద్యా అభయం" పవన్ కళ్యాణ్ గారి ఆశయ సాధనలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం "పవనన్న ప్లాంటేషన్ డ్రైవ్" పెడదారిన పడుతున్న యువత డ్రగ్స్ కి అడిక్ట్ అయి జీవితాలు నాశనం చేసుకుంటున్న తరుణంలో యువతని క్రీడల పట్ల చేయాలని ఉద్దేశంతో "పవనన్న క్రికెట్ కప్" మరియు ఫుట్బాల్ టోర్నమెంట్లను నిర్వహించబోతున్న ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం మైఫోర్స్ నూతన కమిటీలను మైఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు మై ఫోర్స్ మహేష్ ఈరోజు జరిగిన కార్యక్రమంలో ప్రకటించారు ఐఫోర్స్ నూతన కమిటీలు అధ్యక్షుడిగా ఉమేష్ ఉపాధ్యక్షులుగా ఫాజిల్ ఖాన్, చుక్క నితిన్ రాజ్, ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీగా



విద్యాసాగర్, సందీప్ రెడ్డి జనరల్ సెక్రటరీలుగా మధుసూదన్ రాయల్, మేకల వెంకటరాజు ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొట్టాల సురేష్, దండు రేవంత్ కుమార్ వర్కింగ్ సెక్రటరీగా మనోజ్ కుమార్, అప్సర్ భాష మై ఫోర్స్ అనుబంధ సంఘాలు మై ఫోర్ స్పోర్ట్స్ అథారిటీ అధ్యక్షుడిగా భోగ్గల మహేంద్ర ఐటీ వింగ్ అధ్యక్షుడిగా తోట రతీష్ ఎంప్లాయిస్ అధ్యక్షుడిగా వెన్నం సురేష్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా బసినికొండ శోభ యూత్ వింగ్ అధ్యక్షుడిగా గౌర నికేష్ సోషల్ మీడియా ఇన్చార్జిగా బి జయంత్ ప్రోగ్రామ్స్ కమిటీ అధ్యక్షుడిగా కలవలపల్లి నాగేంద్ర మై ఫోర్స్ తంబాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా సద్దికూటి దామోదర్ పీలేరు నియోజకవర్గ ఇన్చార్జిగా బూజుపేట గంగాధర్ మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా నవీన్



కుమార్ కురబలకోట మండల అధ్యక్షుడిగా ఉప్పుతోల కృష్ణమూర్తి తంబాలపల్లి మండల అధ్యక్షుడిగా దొడ్డింటి రఘునాథ్ మైఫోర్ చారిటబుల్ ట్రస్ట్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ గా డాక్టర్ రిచర్డ్ స్టీఫెన్ వెస్లీ, జలజాక్షి, శెట్టిపల్లి హరిబాబు, కే కృష్ణకుమార్, కరణం సునీత లను మొదటి విడత మైఫోర్స్ కమిటీల్లో మై ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు మైఫోర్స్ మహేష్ నియమించి వారికి నియామక పత్రాలు అందించడం జరిగింది, వీరందరూ కలిసి మైఫోర్స్ ఆధ్వర్యంలో జరగబోయే అన్ని సామాజిక కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించడంతోపాటు మైఫోర్స్ సిద్ధాంతం అయినటువంటి కుల మత ప్రాంత భేదాలు లేని సమాజం లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ సూచించారు.

## బీసీలు అంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు సామాజిక శక్తి...

### తిరుపతి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..

**తిరుపతి జూలై 6 (రిపబ్లిక్ న్యూస్)**

అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి జనాభా ప్రాతిపదికన నిధులను కేటాయిస్తూ అన్ని కులాల అభివృద్ధికి కృషి చేస్తున్నది ఒక్కతెలుగుదేశం పార్టీ నేనని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం తిరుపతి ఇందిరా మైదానంలో బీసీ ఆత్మగౌరవ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ వెల్ఫేర్ మంత్రి సవిత, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ ఇతర ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ శాసనసభ్యులు, బిసి సంక్షేమ సంఘం ముఖ్య నాయకులు తో కలిసి తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీ కార్పొరేషన్ కు, అదే విధంగా బీసీ ఉప కులాల కార్పరేషన్లకు అధిక శాతం నిధులను కేటాయించి బీసీలను ఆర్థికంగా సామజికంగా పైకి



తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని కొనియాడారు. బీసీల అంటే వెనకబడిన వారు కాదని బీసీలు అంటే సమాజాన్ని ముందుకు నడిపే వారని పేర్కొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించాలి.

**ఆత్మగౌరవ జండా ఎగరవేయాలని విజ్ఞప్తి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై07రిపబ్లిక్ న్యూస్**
ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జిల్లా నాయకులకు నియోజకవర్గ నాయకులకు మండల అధ్యక్షులకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు మాదిగ మాదిగ ఉపకులాల సమాజానికి సామాజిక విజ్ఞప్తి సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆత్మగౌరవ జండా ఎగరవేయాలని ఉదయం జండా కార్యక్రమాలు నిర్వహించాలని సాయంత్రం సభలు నిర్వహించి అన్ని వర్గాలను ఆ సభలో భాగస్వాములను చేసి ఎమ్మార్పీఎస్ సమాజానికి అందించిన ఫలాలను వివరించి ఎమ్మార్పీఎస్ కు




అండదండగా నిలిచిన అన్ని సామాజిక వర్గాల శ్రేయోభిలాషులకు శాలువాలతో సన్మానం చేసి ఒక పండగల ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవాలని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఒక పండగల ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవాలని కోరుకుంటున్నాం.



# జగ్జీవన్ రామ్ గారి 39వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన డా. ముప్పారం ప్రకాశం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై07రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కేంద్రంలో డాక్టర్ ముప్పారం ప్రకాష్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య పోరాట యోధుడు, గాంధేయవాది జగ్జీవన్ రామ్ గారి 39వ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జై భారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర కన్వీనర్
సాహసం రాష్ట్ర అధ్యక్షులు డా ముప్పారం ప్రకాశం.
ఈ సందర్భంగా ప్రకాశం మాట్లాడుతూ భారత దేశ చరిత్రలోనే అతి పిన్న వయస్సులో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బాబుజీ, భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రిగా, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా, భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా, నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా, మరీ ముఖ్యంగా సామాజిక న్యాయరక్షకుడిగా గాంధీజీ



నడిపిన హరిజనోద్యమ భాగస్వామిగా మనకు కన్పిస్తాడు. ఆయన ఈ దేశ ప్రధానిగా గనుక పీఠం అధిరోహించి ఉండిఉంటే ఈ దేశ పరిస్థితి మరోలా ఉండేదని చెప్పడం అతిశయోక్తి కాదన్నది సత్య మని ప్రకాశం అన్నారు. అంత గొప్ప శక్తివంతమైన మహోన్నతుడికి కనీసం ఇప్పటికైనా భారతరత్న పురస్కారం ఇవ్వాలని బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఆయన 39వ వర్ధంతి సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కెంపుల రాజు, సంఘం గౌరవాధ్యక్షులు డప్పోల్ల రమేష్, న్యాయవాది మాతంగి చిరంజీవి, వాగ్గేయకారులు సొన్నాయిల బాల్ రాజు, ఉపాధ్యాయులు చెన్నగల్ల సాయిలు, డప్పు కళాకారులు ఆయిదాల ప్రవీణ్, స్వేరో నాయకులు బీబీపేట రాజు, మల్లేష్ గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు మొల్లి నవీన్ మాదిగ, దళిత నాయకులు కేరూర్ కుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల కోసం పోరులో సిఐటియు ఘన విజయం, "సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన అధికారులు"

**జూన్ 4వ తేదీన సమ్మె నోటీసు ఇవ్వడంతో ఆందోళన ప్రారంభించిన స్విమ్స్ కార్మికులు**
**జూలై 5వ తేదీ శనివారం నాటి రాత్రి అధికారుల హామీతో నేడు దీక్షలను విరమించారు.**

**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 6 జులై ( రిపబ్లిక్ న్యూస్ ):**
స్విమ్స్ ఆసుపత్రిలో మూడు దశాబ్దాలకు పైగా పనిచేస్తున్న వార్డు బాయ్ లు తమకు వేతనాలు పెంచడంలోనూ, హోదాను నిర్ణయించడంలోనూ వివక్ష జరుగుతున్నదని గత రెండేళ్లుగా టీటీడీ యాజమాన్యం, స్విమ్స్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువచ్చారు. సమస్య పరిష్కారానికి పలు సందర్భాల్లో అధికారులు హామీలు ఇచ్చినా అమలు కాలేదు. వేతనాలు పెంచాలని, గతంలో తాము చేస్తున్న పనులకు అనుగుణంగా శానిటేషన్ పేరును మార్చి వార్డుబాయ్ ల హోదాను ఇవ్వాలని, రిలీవర్లను కార్పొరేషన్ లో విలీనం చేయాలని కోరుతూ ఎనిమిది వందల మందికి పైగా కార్మికులు చేపట్టిన ఆందోళన తీవ్ర రూపం దాల్చి ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో టీటీడీ యాజమాన్యం ఉద్యమాలపై ఎస్మా అమల్లో ఉన్నందున సమ్మెలు నిషేధమని, ఆందోళనలు చేపడితే ఉద్యోగాల్లోంచి తొలగించాల్సి వస్తుందని ప్రకటన చేయటంతో ఆగ్రహానికి గురైన కార్మికులు సమ్మెకు వెళ్లారు. దీంతో స్విమ్స్ ఆసుపత్రిలో రోగులు పలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. పరిస్థితిని గమనించి యుద్ధ ప్రాతిపదికన ఇఓ, కలెక్టర్, ఎస్పీ జోక్యం చేసుకుని అధికారులను పంపి, సమ్మెను విరమించాలని విజ్ఞప్తి చేయడంతో, రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమ్మెను విరమించి శిబిరాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నాడు టీటీడీ ఈవో శ్యామలరావు, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు లు తిరుపతి పద్మావతి అతిథి గృహంలో సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష



నిర్వహించారు. కార్మికుల సమస్యలపై సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని నిర్ణయించారు. శనివారం నాటి మధ్యాహ్నం ఆందోళన చేపడుతున్న కార్మిక సంఘం సిఐటియు నేతలతో కలిసి ఆర్డీఓ కార్యాలయంలో చర్చలు జరిపారు. ఈ చర్చలలో టీటీడీ ఉన్నతాధికారులు, రెవెన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. అధికారులు చర్చల సారాంశాన్ని సమగ్రంగా నేతలకు వివరించారు. సానుకూల అంశాలు ఉండడంతో అందరూ కలిసి కార్మికుల వద్దకు వెళ్లాలని నిర్ణయించారు. శనివారం నాటి రాత్రి డైరెక్టర్ ఆర్ వి కుమార్, ఆర్డీఓ రామ్మోహన్ రెడ్డి, ఏఎస్పి రవి మనోహరా చారి, టిటిడి ఎఫ్ఏ అండ్ సి ఏ ఓ రవి ప్రసాద్, డిప్యూటీ ఈఓ గోవిందరాజులు, వీజీవో సదాలక్ష్మి, లక్ష్మీ శ్రీనివాస కార్పొరేషన్ జియం రామ్ కుమార్, స్విమ్స్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తదితరులు ఆసుపత్రి ప్రాంగణంలోని కార్మికుల నిరాహార దీక్షల శిబిరం వద్దకు చేరుకున్నారు. అప్పటికే పెద్ద సంఖ్యలో పోగయిన కార్మికులను ఉద్దేశించి అధికారులు, నేతలు ప్రసంగించారు. స్విమ్స్ కార్మికుల సంఘం ప్రతినిధులు సమర్పించిన ఎనిమిది రకాల అంశాలపై శుక్రవారం నాడు ఈఓ అధ్యక్షతన సమగ్రంగా చర్చించామని సానుకూల నిర్ణయాలు చేశామని, అధికారులు ప్రకటించారు. రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారులు నిమ్మగడ్డ రమేష్ కుమార్, చక్రపాణిల ఆధ్వర్యంలో టీటీడీలోని వివిధ విభాగాల్లో నెలకొని ఉన్న సమస్యల గురించి చర్చిస్తున్నారని వారికి ఈ సమస్యను దఖలు పరిచామని వివరించారు. కార్మికులు చెబుతున్న సమస్యల పట్ల అధికార యంత్రాంగం సానుకూలంగా ఉందని వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, వందవాసి నాగరాజు, టి సుబ్రమణ్యం, కే వేణుగోపాల్, మాధవ్, పి బుజ్జి, ఎం రఘు, ఎం శ్రీనివాసులు యూనియన్ నేతలు రవి, సూరి, మారి ముత్తు, గోపి, వేలు, కోటయ్య, జయమ్మ, కుమారి, రజనీకాంత్, వెంకటేశు, మునికృష్ణ, భాష, సుబ్రహ్మణ్యం తదితరులు ప్రసంగించారు.

**నిమ్మరసంతో దీక్షలు విరమణ**
గత పది రోజులుగా రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయి. శనివారం నాడు దీక్షలో కూర్చున్న పలువురు కార్మికులకు డైరెక్టర్, ఏఎస్ పి, ఆర్ డి ఓ, విజిఓ, టీటీడీ ఉన్నతాధికారులు నిమ్మరసం ఇచ్చి దీక్షలు నిర్వహించారు. సానుకూలంగా వ్యవహరించిన అధికారులకు, సిఐటియు నేతలు కార్మికులు ధన్యవాదాలు తెలియజేశారు. రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని ఉపసంహరిస్తున్నట్టు నేతలు ప్రకటించారు. కె. వేణుగోపాల్, కార్యనిర్వాహక అధ్యక్షులు, స్విమ్స్ కార్మిక సంఘం, తిరుపతి.

# సంగారెడ్డి జిల్లా లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై07రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి పట్టణ లో కొత్త బస్టాండ్ ముందు జిల్లా అధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ పనిగంటలు 10 గంటలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడానికి నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ముందు ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జీవో నెంబర్ 282 ను దహనం చేశారు. జిల్లా అధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# విజయవాడలో BSP ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశానికి విజయవాడకు, మహావేడుకలా బయలుదేరిన బహుజన్ సమాజ్ పార్టీ చిత్తూర్ పార్టీ శ్రేణులు

**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 6 జులై ( రిపబ్లిక్ న్యూస్ ):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రిటైర్డ్ జిల్లా జడ్జి గౌ శ్రీ. పెనుమూరుగురప్ప పర్యవేక్షణలో ఈ రోజు విజయవాడాలో జరగనున్న బహుజన సమాజ్ పార్టీ సమావేశనికి హాజరువ్వడానికి, చిత్తూర్ నుండి ఉత్సాహంగా



వేడుక వాతావర్నంలో తమ ప్రయాణం మొదలుపెట్టిన వారిలో నగరి నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి. ఎం ప్రేమావతి, నగరి నియోజకవర్గ కన్వీనర్ జయసుధ, BSP-చిత్తూరు జిల్లా అధ్యక్షులు శ్రీ.పి.సురేంద్రబాబు, తిరుపతి జిల్లా అధ్యక్షులు శ్రీ. పేరాల జయ చంద్ర, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ. వల్లతూరు ఉదయ కుమార్, మరియు నగరి నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జ్ మరియు చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు వై నాగూర్ మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఐఐటీ కీ ఎంపికైన విద్యార్థి విద్యార్థినిలకు స్వీట్ తినిపించి శాలువా తో సన్మానం చేసిన

## నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై07రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మండలల పరిధిలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు బాసర త్రిబుల్ ఐఐటీ కీ ఎంపికైన విద్యార్థులకు స్వర్గీయ ఎమ్మెల్యే స్వగృహంలో సన్మానించారు. వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో నారాయణఖేడ్ పేరు రాష్ట్ర స్థాయిలో తీసుకు రావాలన్నారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత పదవులను అలంకరించాలని వారు తెలిపారు. విద్యార్థులు తమ గురువులకు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారిని గర్వించే విధంగా చూడాలన్నారు.ఐఐటీ కీ ఎంపికకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందంకీ శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి .ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్. లింగారెడ్డి. తాజా మాజీ ఎంపిటిసి . రఘుపతి రెడ్డి మాజీ సర్పంచ్ . రవి పి ఎస్ ఎస్ వైస్ చైర్మన్,రాధా కిషన్, జాల శంకర్, కిష్టన్న. శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి. గ్రామ నేతలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నారాయణఖేడ్ లింక్ రోడ్డు ప్రారంభం చేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై07రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం మండల జగన్నాథ్ పూర్ నుండి పంచాగామ గ్రామం మధ్య లింక్ రోడ్డు ప్రారంభం చెసి గ్రామం ల మధ్య అనుసంధానం చేసిన ఎమ్మెల్యే గారికి సన్మానం చేసి ధన్యవాదములు తెలిపిన గ్రామస్తులు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి .ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కాంగ్రెస్ నాయకులు గ్రామం పెద్దలు పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ.శంకరయ్య స్వామి.మైనొద్దీన్. నరేష్ యాదవ్. విజయ్.రాములు. విర్ శెట్టి. విఠల్ యాదవ్. సుకుమార్. పండరి.శంకర్. అవప్ప.గౌడ్. . గ్రామ నేతలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పరామర్శించి ధైర్యం చెప్పిన, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై07రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన అప్తులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఈర.శంకర్ రెడ్డి నిన్న గుండె పోటుతో మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులతో మరియు గ్రామ పెద్దలతో మాట్లాడుతూ వారు కాంగ్రెస్ పార్టీ కి చేసిన చేసిన సేవలు ఎప్పుడూ మర్చిపోలేమని వారి మరణం కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో వారితోపాటు పాటు సంగన్న న్యాయవాది, మరియు శంకర్ రెడ్డి గారి సోదరుడు సంగా రెడ్డి, ఈ,రామ్ రెడ్డి, సాయి రెడ్డి,పట్లోళ్ల.నాగిరెడ్డి,ఈ.విజయ్ రెడ్డి, మోహన్ రెడ్డి, అంజి రెడ్డి,గోపాల్ రెడ్డి,దత్తు రెడ్డి,శివ రెడ్డి,తదితరులు ఉన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ మరియు ప్రొసీడింగ్ డాక్యుమెంట్స్ పంపిణీ చేసిన

## నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై07రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మండల రుద్రరాం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను భూమిపూజ చేసి ప్రొసీడింగ్ సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేసిన చేసి పనులు ప్రారంభించినారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే గారికి శాలువాతో సన్మానించరు. అలాగే వారు మాట్లాడుతూ భవన నిర్మాణలు తొందరగా కంప్లీట్ చేయాలని అధికారులకు లబ్ధిదారులకు గ్రామం నేతలకు సూచించిన,నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ నాయకులు గ్రామం పెద్దలు చిలుకపల్లి జనార్ధన్. శేరి రాజు మాజీ సర్పంచ్లు. వినోద్ పటేల్ పార్లమెంట్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు. శ్రీకాంత్ రెడ్డి. సంగారెడ్డి.బాబా సెట్.ఇంద్ర రెడ్డి .ఎసప్ప.ధనరాజ్ పటేల్, కాశినాథ్ పటేల్,గ్రామ నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు .



# సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగము చేసుకోగలరు సంగారెడ్డి జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై07రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి పట్టణ కేంద్రంలోసంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 7వ తేదీన ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1: 30 గంటల వరకు ప్రజల నుంచి నేరుగా వినతి పత్రాలు స్వీకరిస్తారని చెప్పారు. ప్రజల అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.







# ఐశ్వర్యం వైభవం
## వారాదయ్య మహోత్సవాలు







**శ్రీ సత్య సాయి జిల్లా. ప్రతినిధి, జులై 06 ( రిపబ్లిక్ న్యూస్ )** స్వామివారి మహోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. సింధూరం పూతతో, ఆకు పూజ, ప్రత్యేక పూలమాలల అలంకరణతో ఏకాదశి పర్వదినాన భక్తులకు వారాదయ్య కొండపై వెలసిన వారాదయ్య ఆంజనేయ స్వామిగా దర్శనమిచ్చాడు. ప్రతి సంవత్సరం జులై మొదటి వారంలో నుంచి మూడు రోజుల పాటు ఆంజనేయస్వామి మహోత్సవాలను శ్రీ వారాదయ్య స్వామి డెవలప్ మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. శ్రీ సత్యసాయి జిల్లా కనగానపల్లి మండలంలో కోనాపురం గ్రామ సమీపాన కొండపై వెలిసిన ఆంజనేయ స్వామి మహోత్సవాలు ఆదివారం ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యాయి. ఋత్వికులచే తొలి అఖండ దీపోత్సవాన్ని వెలిగించారు. అనంతరం మహోత్సవ కార్యక్రమాలు మొదలయ్యాయి. 5 అడుగుల ఆంజనేయ స్వామి రాతి విగ్రహానికి స్వామివారి వెండి ప్రతిమను, గొడుగులను, అలంకరించడంతో కాంతివంతంగా, శోభయామానంగా భక్తులకు దర్శనమిచ్చాడు. భారీ పూల మాలలు వారాదయ్య స్వామికి అలంకరించారు. సింధూర తిలకం దిద్ద తొలి ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

ఆలయంలో భక్తులు వారాధయ్య స్వామి గోవిందా గోవిందా, ఆంజనేయ స్వామి గోవిందా గోవిందా అంటూ

గోవింద నామస్మరాలతో భక్తుల తాకిడికి ఆలయం కిటకిటలాడింది. కొండపై వెలిసిన వారాదయ్య స్వామిని సందర్శిస్తే గాని జీవితం పరిపూర్ణం కాదని అంటారు. పురాతన దేవాలయంలో ఎత్తయిన కొండపై 5 అడుగుల రాతిపై చెక్కబడిన ఆంజనేయస్వామి విగ్రహం దర్శనమిచ్చి భక్తులను ఆశ్చర్య చకితులను చేశాయి. కొండపై ఆలయంలో స్వామి వారి విగ్రహం ప్రత్యేకంగా నిలబడి ఉంది. వెండి ప్రతిమలో కుడివైపు భంగిమలో కనిపిస్తాడు. ముఖం వెండి కవచంతో స్వామి దర్శనం ఇవ్వడం మరో విశేషం. ఈ ఆలయం పురాతన దేవాలయంగా ప్రసిద్ధిగాంచింది. ఈ ఆలయంలో దైవదర్శనం ప్రశాంతతకు నిలయం. వారాదయ్య స్వామి వారిని దర్శిస్తే శని, పీడ గ్రహ దోషాలు తొలగిపోతాయి. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు వారాధయ్య మహోత్సవాలలో పాల్గొన్నారు. ఎన్నో ఏళ్ల పురాతన దేవాలయం అని చెబుతారు. బ్రహ్మోత్సవాలలో మూడు రోజుల పాటు అన్నదానం ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను ఆలయ సొసైటీ సభ్యులు పర్యవేక్షిస్తారు. భక్తులకు కొంగుబంగారమై ఉన్న వారాధయ్య స్వామికి ఆదివారం ఋత్వికులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

ఆదివారం రాత్రి ఆలయ ప్రాంగణం భజనలు, భక్తి గీతాలతో, గోవింద నామ స్మరణాలతో మారు మ్రోగిరోగింది.

రేపటి సాయంత్రానికి వారాదయ్య స్వామి వారి మహోత్సవాలు ముగుస్తాయి.








## దళిత బహుజనుల సంక్షేమం కోసం
## అవిశ్రాంత కృషి చేసిన మహానీయుడు
### మాజీ ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రావు వర్ధంతిని, డాక్టర్ జగ్జీవన్ రావు వర్ధంతిని సందర్భంగా జహీరాబాద్ ఎమ్మెల్యే మణికరావు ఘన నివాళులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై07రిపబ్లిక్ న్యూస్**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో మాజీ ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రావు వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే మణికరావు ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దళిత బహుజనుల సంక్షేమం కోసం అవిశ్రాంత కృషి చేసి, భారత ఉప ప్రధానిగా దేశానికి విశేష సేవలందించిన స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రావు అన్నారు. వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ ను కలిసిన వీరశివ లింగాయత్ సభ్యులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై07రిపబ్లిక్ న్యూస్**
నారాయణ ఖేడ్ నియోజకవర్గంజహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ ను వీర శివ లింగాయత్ సభ్యులు శనివారం కలిశారు. కాశీపూర్ లో నూతనంగా నిర్మిస్తున్న భవనిర్మాణ శంకుస్థాపనకు హాజరు కావాలని పత్రికను అందజేశారు. ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు జిల్లా అధ్యక్షుడు నర్సింలు తెలిపారు.



### తల్లికి వందనం పథకంతో విద్యార్థుల
## కుటుంబాల్లో ఆనందం




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 6 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు 5.వ రోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నందిగామ నియోజకవర్గం నందిగామ మండలం కేతవీరుని పాడు గ్రామం లో స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య సూచన మేరకు సుపరి పాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఇంటింటినీ సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకుని వారి అభిప్రాయాలను సేకరించి సంవత్సర కాలంలో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల గురించి స్థానిక ప్రజలకు వివరిం చిన నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి శ్రీవీరాస్వామిన్. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రాష్ట్ర బీసీ నాయకు రాలు ఎలగాల నూకానమ్మ, యూనిట్ ఇంచార్జ్ గరిమెడి సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు నెలకుదుటి రామారావు , విజయ డైరీ డైరెక్టర్ సీనీయర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నెలకుదిటి నాగేశ్వరరావు, బూత్ కన్వీనర్స్ నెలకుదుటి మస్తాన్రావు, దోసపాటి అశోక్, జమ్ముల చలపతి , శ్రీనివాసరావు, కోలగాని ప్రసాదు, కిషోర్, జ్ఞనయ్య , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో పీర్ల పండగ
### పీర్ల చావిడి లో భారీ అన్నదానం
### కుల మతాలకతీతంగా భక్తులు హాజరు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 6 (రిపబ్లిక్ న్యూస్**
నందిగామ భారత్ టాకీస్ రోడ్ లో గల పీర్ల చావిడిలో పీర్ల పండుగ అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ పీర్ల పండుగ వేడుకకు భక్తులు కులమతాలక తీతంగా హాజరై పీర్లను తిలకించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగానికి గుర్తుగా జరుపుకునే పండుగ మొహర్రం మంచిత నానికి, త్యాగానికి మొహర్రం ప్రతీక. ముస్లిం సోదర, సోదరిమ ణు లందరికి మొహరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకను తిలకించడానికి నందిగామ పట్టణ భక్తులు తరలి వచ్చారు. గత నెల 27 ప్రారంభమైన ఈ వేడుక నేటి సోమవారంతో ముగియనుంది. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, రాష్ట్ర లీగల్ సెల్ దేశం పార్టీ కార్యదర్శి షేక్ కరీముల్లా, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమామ్ జానీ, మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షు లు పితాన్ మేస్త్రి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.